**ప్రతిసారి తగ్గను..**

తమిళనాడు సమీపంలో సముద్రంలో ఉన్న రామేశ్వరం (లైలా' ప్రీరిలీజ్ ఈవెంట్ లో కమెడియన్ పృథ్వీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన సంగతి తెలిసిందే. వైసీపీని టార్గెట్ చేసేలా పరోక్షంగా ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమా హీరో విష్వక్సేన్, చిత్ర నిర్మాత సాహు గారపాటి స్పందిస్తూ అలా జరిగినందుకు క్షమాపణ చెప్పారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**మా తాత రసికుడు...**

సరదా కామెంట్లు చేయడంలో మెగాస్టార్ చిరంజీవి ఎప్పుడూ ముందుంటారు. నిజ జీవితంలో కూడా ఆయన ఎంతో సరదాగా ఉంటారు. తాజాగా ఆయన మరోసారి అందరినీ కడుపుబ్బ నవ్వించారు. బ్రహ్మానందం, ఆయన కుమారుడు గౌతమ్ కలిసి నటించిన 'బ్రహ్మ ఆనందం' ప్రీరిలీజ్ ఫంక్షన్ కార్యక్రమానికి చిరంజీవి హాజరయ్యారు.

సూర్యాపేట | గురువారం | 13-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 361 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# ప్రజలను దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి


- ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచితాలు మంచి పద్ధతి కాదన్న సుప్రీంకోర్టు
- వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడటం లేదు
- కేంద్ర ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉంది



న్యూఢీల్లీ,ఫిబ్రవరి12: ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉచిత పథకాలు ఇవ్వడం ఏమాత్రం మంచిది కాదని, వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడటం లేదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులైన వారికి ఆశ్రయం కల్పించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం ఉచితాలపై పైవిధంగా వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలు ప్రకటించే పద్ధతి మంచిది కాదని పేర్కొంది. దురదృష్టవశాత్తూ వీటి కారణంగా ప్రజలు కష్టపడి పనిచేసేందుకు ఆసక్తి చూపడం లేదని అభిప్రాయపడింది. ఉచిత రేషన్, డబ్బులు అందుతున్నాయని... ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతో ఇలా జరుగుతోందని వ్యాఖ్యానించింది. ప్రజలకు సౌకర్యాలు అందించాలనే ప్రభుత్వాల ఉద్దేశాలు మంచివేనని, కానీ వారిని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని సూచించింది.

# ప్రధాని మోదీ విమానానికి ఉగ్ర బెదిరింపులు

- సోమవారం నాడు నాలుగు రోజుల విదేశీ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ
- ఈ పర్యటనలో భాగంగా ఫ్రాన్స్, అమెరికాలను సందర్శించనున్న పీఎం
- ప్రధాని ఫ్లైట్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరగవచ్చని తమకు సమాచారం వచ్చిందన్న ముంబయి పోలీసులు
- ఈ మేరకు ఫిబ్రవరి 11న ముంబయి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చినట్లు వెల్లడి




న్యూఢీల్లీ,ఫిబ్రవరి12: ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. సోమవారం నాడు నాలుగు రోజుల విదేశీ పర్యటనకు ఆయన బయలుదేరి వెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రధాని ప్రయాణిస్తున్న విమానానికి ఉగ్ర బెదిరింపులు రావడం కలకలం సృష్టించింది. మోదీ ఫ్లైట్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరగవచ్చని తమకు సమాచారం వచ్చినట్లు ముంబయి పోలీసులు తెలిపారు.

# నేటి నుంచి మేడారం చిన్న జాతర..

- నేడు మండమెలిగె పండుగతో జాతర ప్రారంభం
- గురువారం మండమెలిగె పూజలు.. ఎల్లుండి భక్తుల మొక్కుల చెల్లింపు
- శనివారం మినీ జాతర
- తరలి వస్తున్న భక్తులు



ములుగు, ఫిబ్రవరి12: ములుగు జిల్లాలోని మేడారంలో నేటి నుంచి సమ్మక్క, సారలమ్మ మినీ జాతర ప్రారంభం కానుంది. సాధారణంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుంది. మధ్యలో వచ్చే ఏడాది మాత్రం మినీ జాతరను నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో నేడు ప్రారంభం కానున్న జాతర 15వ తేదీ వరకు కొనసాగుతుంది. నేడు మండమెలిగె పండుగతో జాతర ప్రారంభిస్తారు. రేపు మండమెలిగె పూజలు, ఎల్లుండి (శుక్రవారం) భక్తుల మొక్కుల చెల్లింపు, శనివారం చిన్న జాతర నిర్వహిస్తారు. జాతర నిర్వహణకు ప్రభుత్వం 5.3 కోట్ల రూపాయలు కేటాయించింది. తెలుగు రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర, ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చే భక్తుల కోసం అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. కాగా, జాతర నేపథ్యంలో వనదేవతల దర్శనం కోసం భక్తులు ఇప్పటికే భారీగా తరలివస్తున్నారు. దీంతో మేడారం ప్రాంతాలు భక్తులతో కళకళలాడుతున్నాయి.

# సైన్యాన్ని రాహుల్ అవమానించారంటూ బీఆర్‌వో మాజీ డైరెక్టర్ ఫిర్యాదు

- భారత్ జోడో యాత్ర సందర్భంగా ఆర్మీపై రాహుల్ వ్యాఖ్యలు
- మార్చి 24న తమ ఎదుట హాజరు కావాలని కోర్టు ఆదేశం

న్యూఢీల్లీ,ఫిబ్రవరి12: భారత ఆర్మీని అవమానించేలా వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై నమోదైన కేసులో లక్నో లోని ప్రత్యేక ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు సమన్లు జారీచేసింది. మార్చి 24న తమ ముందు హాజరు కావాలని రాహుల్‌ను ఆదేశించింది. 'భారత్ జోడో యాత్ర సందర్భంగా డిసెంబర్ 2022లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ భారత ఆర్మీని అవమానించేలా వ్యాఖ్యలు చేశారని బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) మాజీ డైరెక్టర్ ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ ఫిర్యాదు చేశారు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలతో భారత ఆర్మీని అవమానించారని శ్రీవాస్తవ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జాతీయ సరిహద్దులను కంటికి రెప్పలా కాపాడుతున్న ఆర్మీపై రాహుల్ వ్యాఖ్యలు తగవని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (ఏసీజేఎం) కోర్టు రాహుల్‌కు తాజాగా సమన్లు జారీ చేసింది. 2022 డిసెంబర్ 9న రాహుల్ గాంధీ విలేకరులతో మాట్లాడుతూ.. చైనా గురించి మీడియా తనను ఏమీ అడగదని తన స్నేహితుడితో పందెం కట్టానని పేర్కొన్నారు. 2 వేల చదరపు కిలోమీటర్ల భారత భూమిని ఆక్రమించిన దేశం గురించి, మన సైనికులను చంపిన దేశం



గురించి, అరుణాచల్ ప్రదేశ్‌లో మన సైనికులపై దాడి చేస్తున్న దేశం గురించి 'ప్రెస్' తననేమీ అడగదని పేర్కొన్నారు. తాను చెప్పింది నిజమేనని, దేశం గమనిస్తోందని, వేరేలా ఆలోచించవద్దని రాహుల్ పేర్కొన్నారు.

# 12వ తేదీ వచ్చినా ఇంకా జీతాలు చెల్లించలేదు

- హెూంగార్డులకు ఇంకా జీతాలు చెల్లించలేదన్న హరీశ్ రావు
- 16 వేలకు పైగా హెూంగార్డులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన
- వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి12: ఈ నెలలో 12 రోజులు గడుస్తున్నా హెూంగార్డులకు ప్రభుత్వం జీతాలు చెల్లించలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వ తీరు వల్ల రాష్ట్రంలోని 16 వేలకు పైగా హెూంగార్డులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు. పిల్లల ఫీజులు, ఇంటి అద్దెలు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని చెప్పారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా వాతలు అని ఎద్దేవా చేశారు. హెూంగార్డులకు ఇంత వరకు జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని హరీశ్ రావు విమర్శించారు. చేతిలో చిల్లిగవ్వలేక హెూంగార్డులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎంఐలు చెల్లించకపోవడంతో బ్యాంకు వాళ్లు ఫోన్లు చేసి నిలదీసే పరిస్థితి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోందని చెప్పారు. దీనికి ముఖ్యమంత్రి ఏం సమాధానం చెపుతారని ప్రశ్నించారు. ఇది ప్రజా పాలన కాదని, ప్రజా వ్యతిరేక పాలన అని అన్నారు. హెూంగార్డులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.



# నన్ను రాజకీయాల్లోకి లాగొద్దు

- హీరో విష్వక్సేన్

'లైలా' ప్రీరిలీజ్ ఈవెంట్ లో కమెడియన్ పృథ్వీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన సంగతి తెలిసిందే. వైసీపీని టార్గెట్ చేసేలా పరోక్షంగా ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమా హీరో విష్వక్సేన్, చిత్ర నిర్మాత సాహు గారపాటి స్పందిస్తూ అలా జరిగినందుకు క్షమాపణ చెప్పారు. అయినా సోషల్ మీడియాలో 'బాయ్ కాట్ లైలా' హ్యాష్ ట్యాగ్ ను ట్రెండ్ చేస్తుండటంతో విష్వక్సేన్ మారోసారి స్పందించారు. 'నేను ప్రతిసారి తగ్గను. ప్రీరిలీజ్ ఈవెంట్ లో జరిగిన దానికి క్షమాపణలు చెప్పాను. ఎక్కువగా ఆలోచించవద్దు. ప్రశాంతంగా ఉండండి. మళ్లీ చెపుతున్నా. నేను నటుడిని మాత్రమే. నన్ను, నా సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దు' అని విష్వక్సేన్ ట్వీట్ చేశారు.



# నేటి నుంచి పవన్ కల్యాణ్ దక్షిణాది రాష్ట్రాల పర్యటన

- హైందవ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా పవన్ దక్షిణాది రాష్ట్రాల్లోని ప్రముఖ ఆలయాల సందర్శన
- ఈ యాత్రలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని ప్రసిద్ధ దేవాలయాలను దర్శించనున్న జనసేనాని
- మూడు రోజుల ఈ యాత్రలో ఏడు క్షేత్రాలను సందర్శన



అమరావతి.ఫిబ్రవరి12: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హైందవ ధర్మ పరిరక్షణ, సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటే లక్ష్యంగా పవన్ దక్షిణాది రాష్ట్రాల్లోని ప్రముఖ ఆలయాలను సందర్శించనున్నారు. ఈ మేరకు ఈ రోజు ఉదయం హైదరాబాద్ నుంచి కేరళలోని కొచ్చిన్ కు బయల్దేరి వెళ్లారు. కొచ్చి సమీపంలోని శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని ఆయన దర్శించుకోనున్నారు. ఈ యాత్రలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని ప్రసిద్ధ దేవాలయాలను జనసేనాని దర్శించుకోనున్నారు. ఇక మూడు రోజుల ఈ యాత్రలో కేరళ, తమిళనాడులోని ఏడు క్షేత్రాలను సందర్శించనున్నారు. వాటిలో అనంతపద్మనాభ స్వామి, మధుర మీనాక్షి, శ్రీ పరుస రామస్వామి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తె సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను పవన్ సందర్శిస్తారని ఆయన టీమ్ వెల్లడించింది. అలాగే గతంలో మొక్కుకున్న మొక్కులు కూడా తీర్చుకోనున్నారని సమాచారం. ఇక ఈ షెడ్యూల్ ముందే ఫిక్స్ చేసినా.. జ్వరం కారణంగా పవన్ కల్యాణ్ పర్యటన వాయిదా పడింది.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాయల్ యూత్



చౌటుప్పల్,ఫిబ్రవరి 12(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ వద్ద నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి.బాబా తండ్రి గాలిబ్ బంగారుగడ్డ కు చెందిన రాయల్ యూత్ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతున్న ఎండి. బాబాకు చికిత్స నిమిత్తం 30 వేల రూపాయలను రాయల్ యూత్ కమిటీ సభ్యులు,20 వార్డు మాజీ కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్ చేతుల మీదుగా నగదును అందజేశారు. ఈ కార్యక్రమం రాయల్ యూత్ అధ్యక్షులు యునుస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బాబా షరీఫ్ మాట్లాడుతూ పేద మైనార్టీ వర్గానికి సంబంధించిన ఎండి. బాబా సైకిల్ పంచర్ షాప్ నడుపుకుంటూ జీవనోపాది కొనసాగిస్తున్న సందర్భంలో అనారోగ్య బారిన పడి,చికిత్స చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్న సందర్భంలో అతన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన రాయల్ యూత్ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో చోటేబాయ్,షాదీ ఖానా చైర్మన్ షేక్ కరీం,ఎండి అబ్దుల్లా,ఏజాష్ పాషా, ఇమ్రాన్,ఫర్దిన్,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# వాగుపై హై లెవెల్ బ్రిడ్జితక్షణమే నిర్మించాలి

**- నల్లాల బాయి ద్వారా గ్రామ ప్రజలకు తాగునీరు అందించాలి!!!**

**- న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలోరాస్తారోకో!!!!**







ఆలేరు ఫిబ్రవరి 12 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక ఆలేరు రహదారి పై గల పెద్దవాగుపై తక్షణమే బ్రిడ్జి పనులు చేపట్టాలని,గ్రామంలో నెలకొన్న త్రాగు నీటి సమస్యను తక్షణ పరిష్కారంగా బావి ద్వారా పాత నల్లాల తోనే గ్రామ ప్రజలకు నీటిని సరఫరా చేయాలని వాటర్ ప్లాంట్,తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొలనుపాక గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కొలనుపాక మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయిందని,దీని వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ,గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా నీరు పోసినప్పటికీ చాలీ చాలక ఇబ్బందులు పడుతున్నరన్నారు.అలాగే వాటర్ ప్లాంట్ కు మిషన్ భగీరథ నీరు సరఫరా లేని మూలంగా గ్రామంలో ఫిల్టర్ నీరు లేక ప్రైవేట్ వాటర్ ప్లాంట్ వారు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.అలాగే సాగునీటి కోసం వాగులో నీటిని వదిలిన మూలంగా అనేక మంది ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని,గత నెల రోజులుగా పదిమంది వాగులో పడి గాయాల పాలయ్యారని అన్నారు.ఒకరు మరణించారు కూడా అని,కాబట్టి గతంలో మంజూరైన హై లెవల్ బ్రిడ్జి ఇంత వరకు పనులు ప్రారంభించక పోవడం సిగ్గు చేటని విమర్శించారు.వెంటనే వాగుపై హై లెవెల్ బ్రిడ్జి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.కొలనుపాక చుట్టూ వాగులు ఉన్నందున ప్రతి సంవత్సరంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు.వెంటనే చుట్టూ ఉన్న వాగుల పై వంతెనలను నిర్మించాలని ఇట్టి విషయంపై స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మా గ్రామం పట్ల చొరవ తీసుకొని వెంటనే నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజు,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మామిడాల సోమయ్య,నాయకులు మామిడాల బాల మల్లేశం,తలారి వెంకటేష్,గుండె బాల నరసయ్య,పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్,నాయకులు మామిడాల మహేష్,పి వై ఎల్ నాయకులు కోలా క్రాంతి,వడ్లకొండ నవీన్,మామిడాల భాను,సాయి,మామిడాల మధు,మలుగ శ్రీశైలం,పాకాల అశోక్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టి. పిసిసి మాజీ అధికార ప్రతినిధి నారబోయిన రవి ముదిరాజ్ జన్మదిన వేడుకలు




మునుగోడు ఫిబ్రవరి 12 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోటీ నారాయణ,మాజీ ఎంపీటీసీలు, పందుల భాస్కర్,జిట్టగోని యాదయ్య,వనం యాదయ్య,సింగారం మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్, జమస్తాన్ పల్లి మాజీ సర్పంచ్ పంతంగి స్వామి,యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు జంగిలి నాగరాజు, మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ అన్వర్,సింగారం గ్రామశాఖ అధ్యక్షులు కుంభం చెన్నారెడ్డి, పగిడిమర్రి నరసింహ చారి,బండారు మల్లేశం,జెట్టి గణేష్ , బొందు రవి, ముక్తార్ పాషా,%ా=% వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు నక్క వెంకన్న, బీసం కృష్ణ, దోటీ మహేష్, పాలకురి మహేష్,దుబ్బ ప్రభాకర్, బొల్లం మహేష్,తీగల స్వామి,మునుగోటి సాయి,బొల్లం సత్యం,కర్నాటి రాంబాబు,పందుల ఉదయ్ ,సాజిద్,ఈద పవన్ మరియు తదితరులు పాల్గొన్నారు...

# బీసీలను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి

**- బైరి విశ్వనాథం గౌడ్**

ఆలేరు ఫిబ్రవరి 12 (నిజం చెపుతాం)సమగ్ర కులగణన లో బీసీ లు 46 శాతం ఉన్నట్టుగా సర్వే ఫలితాలు చూపటం పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని,2014 లో గత ప్రభుత్వం 52 శాతం ఉన్నట్టుగా అధికారికంగా ప్రకటించకున్న సర్వే రిపోర్ట్ గణ%శీ%కాలు చెబుతుంటే 2024 లో 46 శాతం ఉన్నట్టు బీసీ జనాభాను తగ్గించి చూపటం బీసీ లను రాజకీయంగా అణిచివేయలనే కుట్ర జరుగుతోందని,గత పది సంవత్సరాల్లో బీసీ జనాభా దాదాపు 5 శాతం పెరిగిందని అగ్ర కులాల జనాభా పెరుగకున్న 2 శాతం పెరిగినట్టుగా తప్పుడు సర్వేలు చూపి ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ కాపాడుకోవడానికి బీసీలను బలిపశువులను చేస్తున్నారని,హిందు బీసీలుగా ముస్లిం బీసీలుగా బీసీల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం మానుకోవాలని ఏ మతం లో ఉన్న ఏ కులం లో ఉన్న బీసీలు బీసీలుగానే సర్వే రిపోర్ట్ ఉండాలని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ రాష్ట ప్రభుత్వపై అగ్రహం వ్యక్తం చేశారు.అలాగే బీసీల్లో గౌడ,ఈడిగ,శ్రీశయన,శెట్టిబలిజ ఉప కులలైన గౌడ శెట్టి ఏనుగుటి పటం కులాల్లోని మొత్తం జనాభా దాదాపు 26 లక్షలు ఉంటే 16 లక్షలు ఉన్నట్టు సర్వే రిపోర్ట్ ప్రకటించటం విడ్డురంగా ఉందని విశ్వనాథం గౌడ్ మండి పడ్డారు.ఒక్క గ్రేటర్ హైదరాబాద్ లోనే గౌడ జనాభా దాదాపు 5 లక్షల జనాభా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం రాహుల్ గాంధీ తెలంగాణ ను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా బీసీలకు న్యాయం జరిగే విదంగా పోరాడుతుంటే తెలంగాణలో రెడ్ల నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీలను అణిచి వేస్తోందని కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి తప్పుడు రిపోర్ట్ ఇచ్చి అన్యాయం చేస్తోందని విశ్వనాథం ఆయన అన్నారు.అసెంబ్లీ ఎలక్షన్ ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక సంస్థల ఎలక్షన్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి కాలయాపన చేసి రిజర్వేషన్ అమలు చేయకుండా హడావిడిగా అసెంబ్లీ ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వం మీద నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని,ఈ కుట్రను బీసీలు పసిగట్టి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క కుటిల రాజకీయాలను




ఎండగట్టాలని విశ్వనాథం గౌడ్ డిమాండ్ చేశారు.మొదటి నుండి కూడా ఆంధ్ర తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రెడ్ల పార్టీగా అవతరించి బీసీలను పాలితులను చేసారని ఇప్పుడు కూడా అదే కుట్ర జరుగుతోందని విశ్వనాథం గౌడ్ మండి పడ్డారు.ఈ విషయంలో రాహుల్ గాంధీ జాతీయ నాయకత్వం ఆలోచించాలన్నారు.లేకుంటే తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ నామ రూపాలు లేకుండా చేయటానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని,ఇప్పటికైనా బీసీ కుల గణన చేపట్టి రిజర్వేషన్ ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని లేకుంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కి బంగ పాటు తప్పదని విశ్వనాథం గౌడ్ హెచ్చరించారు.ఈ పరిణామాలు చూస్తుంటే అగ్రవర్ణ పార్టీల చేతుల్లో అణిచివేతకు గురవుతున్న బీసీలు రాజకీయంగా బీసీల నాయకత్వంలో కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందని విశ్వనాథం గౌడ్ సూచించారు.

## ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



వలిగొండ ఫిబ్రవరి 12 (నిజం చెపుతాం)మండల పరిధిలోని అరూరు గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాల వల్ల సుంకిశాల పరమేశ్ మరియు అతని తండ్రి సుంకిశాల యాదయ్య మరణించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి 25,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 35,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంత రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్, యాదవ సంఘం అధ్యక్షుడు కసిరబోయిన లింగయ్య, దామెర అంజయ్య, జకిడి మలరెడ్డి, సాయి రెడ్డి, బుర్ర శీను, బుర్ర శ్రీశైలం, రెబ్బస్ సత్తయ్య, మర్రి ముత్యాలు, చెమయ్య, చంద్రయ్య, వేముల ఎట్టయ్య, కసిరబోయిన నరసింహ, కోలూరి రామచంద్రం, కోలూరి వినోద్, సీను, వేముల రమేష్, ఎర్ర సాయి, మాటూరి మెగులయ, రబ్బస్ నరేష్, ఐలపాక స్వామి, కోపుల దాసు, నల్ల సత్తయ్య, జినుకల మల్లేష్, బండ లింగస్వామి, జక్కిడి శీను, భోగారం కిష్టయ్య, నరాల మాలయ్య సుల్తాన్, షరీఫ్, జినుకల బాలనరసింహ, వేముల నరసింహ, పోలపాక బుర్ర శ్రీకర్, సుంకిశాల వెంకటేష్, నరసింహ, పోలపాక కూమర్, సాయిలు, అంజయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేసిన మూడవత్ రవీందర్



రాజపేట,ఫిబ్రవరి12(నిజంచెపుతాం) మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలురు, బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బుధవారం ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవత్ రవీందర్ పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సుమారు 120 మంది విద్యార్థులకు పరిచయ ప్యాడ్ లను పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు గణేష్,వెంకటేష్ శ్రీకాంత్,కార్తీక్,వినోద్, నరేష్ ప్రణయ్,తరుణ్,రామ్,లింగం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు

చౌటుప్పల్,ఫిబ్రవరి 12(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ డివిజన్ అధ్యక్షులు అల్లే రమేష్, డివిజన్ కార్యదర్శి గంగల సోమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ జెండాను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం విద్యుత్ కార్మికుల క్షేమం కోసం ఏర్పడి 12/02/2025 నాటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక యూనియన్ మా 1104 యూనియన్ అన్నారు.ఈ ప్రతిష్టాత్మకమైన యూనియన్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చారిత్రాత్మక సందర్భంగా విద్యుత్ కార్మికులు చౌటుప్పల్ డివిజన్ లోని చౌటుప్పల్, వలిగొండ,పోచంపల్లి, రామన్నపేట,సంస్థాన్ నారాయణపూర్ సెక్షన్లలో యూనియన్ జెండాలు ఎగరవేసి ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకుం టున్నామన్నారు.ఏ విధమైన రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా,ఎటువంటి కులమతాలకు సంబంధం లేకుండా కేవలం కార్మిక శక్తిపై ఆధారపడి కార్మికుడే నాయకుడై నాయకుడే కార్మికుడై విద్యుత్ కార్మికుల క్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఏకైక యూనియన్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఎంతో ఘనమైన చరిత్ర గల యూనియన్ ఏర్పడ్డ నాటి నుంచి 75 సంవత్సరాలలో ఎన్నో విజయాలను సాధిస్తూ కార్మికులకు క్షేమం కోసం అనునిత్యం పోరాడుతూ ఎన్నో మైలురాళ్లను అధిగమిస్తూ ఈనాడు విద్యుత్ శాఖలో 80% కార్మికులతో అగ్రగామి యూనియన్ గా నిలిచిందన్నారు. యూనియన్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూనియన్ లో భాగమైన ప్రతి విద్యుత్ కార్మికునికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కార్యదర్శి ఏ. తిరుమలయ్య,డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి,డివిజన్ అదనపు కార్యదర్శి అశోక్,డివిజన్




అదనపు కార్యదర్శి నోముల యాదయ్య,డివిజన్ ట్రెజరర్ సురేష్,సబ్ డివిజన్ లీడర్ శ్రీరామ్ రెడ్డి,సెక్షన్ లీడర్ సత్యనారాయణ,భిక్షం, సోమన్న,నాగరాజు, శ్రీశైలం,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణేశ్వరి పంచమ వార్షికోత్సవం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి,ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి12,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణేశ్వరి పంచమ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి,ఉప్పల లింగస్వామి,పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,మహ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్, చిలుకూరు శ్రీనివాస్,దూసరి వెంకటేష్ గౌడ్, చిలువేరు శంకర్,విడం సాయి కిషోర్ నేత,చిలువేరు అంజయ్య (పాల),గణం నరసింహ,క్రై మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేశం,ఉప్పల నాగరాజు,కొండ నవీన్,రిపోర్టర్ సింగం కృష్ణ,భానోత్ కిరణ్ నాయక్,కర్నాటి నవీన్,సురపల్లి భాను,తదితరులు,పాల్గొన్నారు.









## ఉత్తమ వైద్య సేవలకు పురస్కారం




చౌటుప్పల్,ఫిబ్రవరి 12(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటి) కాసం లింగయ్య పేషెంట్ లకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు పురస్కారం అందుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 108 జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ ఈఎంఈ మహేష్ స్టార్ ఉత్తమ అవార్డును అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో 108 అంబులెన్సు పైలెట్ వెంకటేష్,పైలెట్ అభిలాష్,ఈఎంటి విశ్వం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లింగయ్య తనకు ఉత్తమ పురస్కారం అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాయల్ యూత్



చౌటుప్పల్,ఫిబ్రవరి 12(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ వద్ద నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి.బాబా తండ్రి గాలిబ్ బంగారుగడ్డ కు చెందిన రాయల్ యూత్ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతున్న ఎండి. బాబాకు చికిత్స నిమిత్తం 30 వేల రూపాయలను రాయల్ యూత్ కమిటీ సభ్యులు,20 వార్డు మాజీ కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్ చేతుల మీదుగా నగదును అందజేశారు. ఈ కార్యక్రమం రాయల్ యూత్ అధ్యక్షులు యునుస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బాబా షరీఫ్ మాట్లాడుతూ పేద మైనార్టీ వర్గానికి సంబంధించిన ఎండి. బాబా సైకిల్ పంచర్ షాప్ నడుపుకుంటూ జీవనోపాది కొనసాగిస్తున్న సందర్భంలో అనారోగ్య బారిన పడి,చికిత్స చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్న సందర్భంలో అతన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన రాయల్ యూత్ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో చోటేబాయ్,షాదీ ఖానా చైర్మన్ షేక్ కరీం,ఎండి అబ్దుల్లా,ఏజాష్ పాషా, ఇమ్రాన్,ఫర్దిన్,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కృష్ణవేణి హై స్కూల్ 17వ వార్షికోత్సవ వేడుకలు







చౌటుప్పల్, ఫిబ్రవరి 12(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని కృష్ణవేణి హై స్కూల్ 17వ వార్షికోత్సవ వేడుకలు వలిగొండ రోడ్డులో గల ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వడ్డనం శ్రీనివాస్,టియు డబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ,ఎంఈఓ గురువా రావు లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ వడ్డనం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉన్నతంగా ఆలోచించాలని సూచించారు.పట్టుదల, క్రమశిక్షణతో పాటు సమయ పాలనతో కూడిన విద్య అవసరమన్నారు.పుస్తక జ్ఞానంతో పాటు జీవన నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. సమాజంలో పిల్లల నడవడికలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.ఇప్పుడు సమయాన్ని వృథా చేస్తే భవిష్యత్తులో బాధపడాల్సి వస్తుందన్నారు.

**సాంకేతిక విజ్ఞానం కత్తితో సమానం - టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ...**

సాంకేతిక విజ్ఞానం కత్తితో సమానమన్నారు. కత్తి రెండు స్వభావాలు కలిగి ఉంటుందని,వైద్యుని చేతిలో కత్తి ఉంటే ప్రాణం పోస్తుందని,రౌడీ చేతిలో ఉంటే ప్రాణం తీస్తుందన్నారు.పిల్లలు సెల్ ఫోన్ వాడుతున్న విధానాన్ని చూసి మురిసిపోకండని తల్లిదండ్రులను హెచ్చరించారు.అందులో మంచి చూస్తున్నారా,చెడు చూస్తున్నారా గమనించాల్సిన విషయం తల్లిదండ్రుల పైన ఉందన్నారు.పిల్లలు ఏడిస్తే తల్లిదండ్రులే స్వయంగా మొబైల్ ను పిల్లలకు చేతులకు ఇస్తున్నారు.దీంతో పిల్లలు మొబైల్ చూస్తేనే తింటున్నారు, పడుకుంటున్నారన్నారు.చిన్నతనం నుంచే పిల్లలకు సమయపాలన బోధపడేలా చేయాలని సూచించారు. తల్లిదండ్రులే సినిమాలు, సీరియల్లు చూస్తూవాటికి అతుక్కుపోతుంటే, పిల్లలు మాత్రం వాళ్లను అనుకరించకుండా పోతారని అని హెచ్చరించారు.పిల్లల ముందే తల్లిదండ్రులు గొడవపడితే వాళ్ళ మనస్తత్వం మారే అవకాశం ఉందని, పిల్లలు తప్పు దోవ పట్టే అవకాశం లేకపోలేదన్నారు.పిల్లల ముందు తల్లిదండ్రులు గౌరవం కాపాడుకోవాలనన్నారు.

**సమాజంలో ఉత్తమునిలా ఎదగాలి... మండల విద్యాధికారి గురవారావు...**

డిగ్రీ వస్తే సమాజం విద్యావంతుడనిగా గుర్తిస్తుందని, సంస్కారవంతునిగా మెలిగితేనే సమాజంలో ఉత్తముడిగా ఎదుగుతావని మండల విద్యాధికారి గురవారావు అన్నారు.కార్యాచరణ, ప్రణాళికతోనే నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవచ్చున్నారు.నీకు ఇష్టమైన లక్ష్యంతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు.అనంతరం చిన్నారులు, విద్యార్థులు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలకు తల్లిదండ్రులు మురిసిపోయారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి హై స్కూల్ చైర్మన్ గుత్త గోపాల్ రెడ్డి, కరస్పాండెంట్ కవిత,ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయుల బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## టి. పిసిసి మాజీ అధికార ప్రతినిధి నారబోయిన రవి ముదిరాజ్ జన్మదిన వేడుకలు



మునుగోడు ఫిబ్రవరి 12 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులుఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోటీ నారాయణ,మాజీ ఎంపీటీసీలు, పందుల భాస్కర్,జిట్టగోని యాదయ్య,వనం యాదయ్య,సింగారం మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్, జమస్తాన్ పల్లి మాజీ సర్పంచ్ పంతంగి స్వామి,యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు జంగిలి నాగరాజు, మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ అన్వర్,సింగారం గ్రామశాఖ అధ్యక్షులు కుంభం చెన్నారెడ్డి, పగిడిమర్రి నరసింహ చారి,బండారు మల్లేశం,జెట్టి గణేష్ , బొందు రవి, ముక్తార్ పాషా,%వా=% వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు నక్క వెంకన్న, బీసం కృష్ణ, దోటీ మహేష్, పాలకురి మహేష్,దుబ్బ ప్రభాకర్, బొల్లం మహేష్,తీగల స్వామి,మునుగోటి సాయి,బొల్లం సత్యం,కర్నాటి రాంబాబు,పందుల ఉదయ్ ,సాజిద్,ఈద పవన్ మరియు తదితరులు పాల్గొన్నారు...

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం ధీమ వ్యక్తం చేసిన బూర నర్సయ్య గౌడ్



ఆలేరు ఫిబ్రవరి 12 (నిజం చెపుతాం) నల్గొండ వరంగల్ ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పులి సరోతం రెడ్డి గెలవడం ఖాయమని మాజీ ఎంపీ బూర నరసయ్య గౌడ్ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షుడు పాశం భాస్కర్ ఎన్నికల జిల్లా ప్రబారి ఓ.శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక కమలమ్మ జనార్ధన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ఎమ్మెల్సీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఇప్పటివరకు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు నిరుద్యోగ,మహిళ,మధ్య తరగతి నిరుపేద కుటుంబాలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని ఆవేదన వ్యక్తి చేశారు.దేశ ప్రజలంతా కేంద్రంలోని నరేంద్ర మోడీ పాలన వైపు చూస్తున్నారని అన్నారు.ప్రపంచ దేశాలకే భారతదేశం పెద్దన్నగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి బిజెపి కార్యకర్త సైనికుల పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించే దిశగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్,దాసరి మల్లేశం,రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉట్కూరి అశోక్ గౌడ్,చందా మహేందర్ గుప్తా,అసెంబ్లీ కన్వీనర్ చిరిగా శ్రీనివాస్,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర,స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్,తునికి దశరథ,కార్యదర్శి అచ్చయ్య,సుంకరి సృజన్,నియోజకవర్గంలోని మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్,నంద గంగేష్,గుండ్లపల్లి మహేశ్వరి,శ్రీధర్ రెడ్డి,కార్యదర్శులు వడ్డేమాన్ నరేందర్,అంకిరెడ్డి శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ నెంబర్ బోగ శ్రీనివాస్,మహిళా మోర్చా మండల అధ్యక్షులు అర్చన,అమరేందర్,నాయకులు మహేష్,బైరి మహేందర్,పూల హనుమంతు,కిషన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిలువేరు సైదులు సహకారంతో గ్లోబల్ హాస్పిటల్ వారి ఉచిత కంటి పరీక్ష శిబిరం





సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి12,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కామన్ సర్వీస్ సెంటర్ హెచ్డిఎఫ్సి మినీ బ్యాంక్ ఆధ్వర్యంలో గ్లోబల్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో సుమారు 200 మందికి ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించడం జరిగినది.అదేవిధంగా ఆపరేషన్ అవసరమైన వాళ్ళకి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ మన శరీరంలో అత్యంత విలువైనటువంటి కళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలని వాటిని ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ అవసరమైన వాళ్ళు కళ్ళజోళ్లను,కంటి చుక్కలను వేయించుకోవాలని ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నటువంటి వారిని ప్రోత్సహిస్తూ ముందు ముందు సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని మాట్లాడడం జరిగింది.స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు నారాయణపురం సిలివేరు సైదులు మాట్లాడుతూ ఈ యొక్క సదుపాయాన్ని ఉపయోగించుకున్న గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి,మునగాల రమణారెడ్డి,మాజీ సర్పంచ్ కొంన్ రెడ్డి నరసింహ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుల బాలకృష్ణ, ముత్యాల విజయ్ గోపాల్,బద్దుల మురళి యాదవ్,ఉప్పల వెంకటేష్, చిలువేరు అంజయ్య,శ్రీను,శంకర్, తదితరులు,పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి






యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి12(నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ భువనగిరి నియోజకవర్గ వరంగల్,నల్గొండ,ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ ఎలక్షన్స్ అసెంబ్లీ కన్వీనర్ చందా మహేందర్ గుప్తా అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రబారి డా" ఓ.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో ప్రతి కార్యకర్త పట్టుకొమ్మల్ల పని చేయాలి,పోటీ వారీగా పతి బూతులు పన్నా ప్రముఖులను నియమించుకొని కార్యా పద్ధతిలో ఉపాధ్యాయులని రెండు మూడుసార్లు కలవాలి అని ఆయన అన్నారు.ఉపాధ్యాయులు చాలా మేధావులు ఉంటారు మేధావులంతా కూడా బిజెపి మద్దతుగా ఉన్నారు. ఎమ్మెల్సీ లో కూడా మన అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి తప్పకుండా విజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ వైపు మేధావులందరూ ఉన్నారు అని ఆయన ప్రవేశపెట్టిన బడ్జెట్ లో చాలా మంది మధ్యతరగతి వాళ్లకు అనుగుణంగా రావడం సంతోషకరంగా ఉందని చాలామంది ఉపాధ్యాయులు తనతో అన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ బోనగిరి అసెంబ్లీ ప్రబారి ఒట్టు పెల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...కార్యకర్తలకు మార్గా నిదేశం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ,డాక్టరు బూర నర్సయ్య గౌడ్,గూడూరు నారాయణరెడ్డి,పోతంశెట్టి రవీందర్,సిఎన్ రెడ్డి,పడమటి జగన్మోహన్ రెడ్డి,నల్ల నర్సింగ్ రావు,మాయ దశరథ, ఎల్.చంద్రశేఖర్,డి.ఎల్ఎన్ గౌడ్,వైజయంతి,పట్నం కపిల్,కృష్ణ,సుదర్శన్,సురేష్,ప్రభాకర్,శైలేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులతో కలసి సాగునీటి కాల్వను సందర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 12(నిజం చెపుతాం)కొండ పోచమ్మ ప్రాజెక్ట్ నుండి ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండలనికి గోదావరి జలాలు అందిచాలని తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామం, నుండి బొమ్మలరామారం మండలం తిమ్మాపూర్ మధ్య ఉన్నటువంటి కెనాల్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారికీ సంబంధించిన అధికారులతో కలసి పర్యవేక్షించారు..గోపాలపురం నుండి తుర్కపల్లి మండలానికి కెనాల్ ద్వారా నీరు వచ్చే మార్గం ఉంది,కానీ బొమ్మలరామారం మండలానికి నీరు వెళ్లే మార్గం ఉన్న"అక్కడ కొన్ని సమస్యలు ఉన్నాయని వాటికి మరమ్మతులు చేస్తే నీరు ప్రవహిచడం జరుగుతుందని.ఈ మేరకే ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కాల్వలను సందర్శించారు.అక్కడ ఉన్న గేట్ లు చిన్నగా ఉండటం వల్ల ఎక్కువగా ప్రవాహం లేదని బొమ్మలరామారం మండల రైతులు తెలుపగ వారి కొరిక మేరకు వెంటనే కాల్వలను సందర్శించి మరమ్మతులు చేయించి మరికొద్ది రోజుల్లోనే బొమ్మలరామారం మండలానికి నీళ్లు అందిస్తామని,తుర్కపల్లి మండలంలోనిచిన్న లక్ష్మాపూర్,మాధపూర్,గోపలపురం గ్రామాలతో పాటు బొమ్మలరామారం మండల పరిధిలోని చికటిమామీడీ,తిమ్మాపూర్,ప్యారారం,సోలిపేట,ఖాజీపేట,మేడిపల్లి,ఫకీర్ గూడా,గ్రామాలకు మరికొద్దిరోజుల్లో సాగునీరు అందిస్తామన్నారు.ప్రతి చెరువు నింపి రైతుల కాళ్లు కడుగుతామని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బొమ్మలరామారం మండల ప్రాంతా రైతులు పెద్ద పాల్గోన్నారు.

# మర్యాదపూర్వకంగాలిసిఐ ని కలిసి మానవహక్కుల పరిరక్షణలిసంఘం సభ్యులు




ఆదోని ఫిబ్రవరి 12 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీ రాం ను గురువారం హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మరియు సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పట్టణం ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలపైన అలాగే అసాంఘిక కార్యక్రమాలపైన గట్టి నిఘా ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ అన్యాయానికి గురైన సామాన్య ప్రజలకు న్యాయం అందించడం లో ప్రజల అభిమానం పొందారని అన్నారు శాంతి భద్రతలు విషయం చర్చించడం జరిగిందని అధ్యక్షులు సురేష్ కుమార్ మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి అసాంఘిక కార్యక్రమాలు, గొడవలు సద్దుమణి గాయని అన్నారు ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్జిల్లా మీడియా కో ఆర్డినేటర్ రాజశేఖర్, మెంబర్స్ నాగరాజు, మహేష్, కారన్, శ్రీదర్ గౌడు, ఇస్వి ఈరన్న, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు

# పారిశుధ్య పనుల తనిఖీ



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 12:- ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా కాకినాడ నగరపాలక కమిషనర్ భావన ఐఏఎస్ బుధవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా కాకినాడ మెయిన్ రోడ్ లోని టౌన్ హాల్, రామాలయం తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణ తనిఖీ చేశారు. రోడ్లు, డ్రెయిన్ల పరిశుభ్రత, చెత్త సేకరణ ఎలా జరుగుతోంది? వంటి విషయాలపై ఆరా తీశారు. పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వెహికల్ యార్డుకు వెళ్లి వాహనాలను పరిశీలించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాఘ పౌర్ణమి పూజలు



మచిలీపట్నం, ఫిబ్రవరి 12,నిజం న్యూస్.మాఘ పౌర్ణమి పురస్కరించుకొని పట్టణంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామున నుండే భక్తులు పెద్దసంఖ్యలో దేవాలయాలకు తరలి వచ్చారు.ప్రధానంగా శివాలయాల్లో అభిషేకాలు,అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రద్ది గాంచిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం లో నేత్ర పర్వంగా అభిషేకాలు జరిగాయి.ఉదయం స్వామి వారికి నమక ,చమకాలతో రుద్రాభిషేకం, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.మహా శివుని విగ్రహం వద్ద భక్తులు దీపాలు వెలిగించి పూజలు చేశారు.అలాగే చిలకల పూడిలో వేంచేసి ఉన్న శ్రీ పాండురంగ స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలోని కైలాస మండపంలో మాఘ పౌర్ణమి పూజలు ఘనంగా జరిగాయి.భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.అలాగే పట్టణంలోని పేరుగాంచిన శ్రీ నాగేశ్వర స్వామివారి దేవస్థానం,జోడుగుళ్ళు దేవస్థానం,చిట్టి పిల్లారయ్య స్వామి వారి దేవస్థానం,గొడుగుపేట శివాలయం,శ్రీ దత్తఆశ్రమం,మాచవరం లోని శ్రీ శాంతా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం,శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం తదితర దేవాలయాల్లో నేత్రపర్వగా మాఘ పౌర్ణమి పూజలు జరిగాయి.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలి

## - చంద్రు నాయక్ గిరిజన సేవా సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 12 (నిజం చెపుతాం)శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 286 వ జయంతి సందర్భంగా ఈ ఏడాది జరుగబోయే ఉత్సవాల ఏర్పాట్ల గురించి చర్చించడానికై రేపు ఉదయం 10.30 గంటలకు మన బంజారా భవన్ దగ్గర గిరిజన ముఖ్యమైన నాయకులు అందరూ రావాల్సిందిగా కోరుతున్నాను

# న్యాయవ్యవస్థ లోని సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలిసిన లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్

## - న్యాయవాది నర్రి స్వామి

చౌటుప్పల్,ఫిబ్రవరి 12(నిజం చెపుతాం) మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్,బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి కురుమ ప్రభుత్వ ప్రతినిధి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,లాయర్స్ ఫోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, లైబ్రరీ కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులకు రక్షణ చట్టాలను ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా శాసనసభలో బిల్ పాస్ చేయాలని తెలియజేశారు. చౌటుప్పల్ లో సబ్ కోర్టు ఏర్పాటు చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నాయి.కాబట్టి ఈ ప్రాంతంలో సబ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని తెలియజేశారు. జూనియర్ న్యాయవాదులకు గౌరవ వేతనం 5వేల రూపాయలు చెల్లించాలన్నారు. ఎక్కువ కేసులు చౌటుప్పల్ కోర్టులో పెండింగ్లో ఉన్నందున రెగ్యులర్ పిపిని అపాయింట్ చేయాలని కోరారు.వీటితోపాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ విద్యావంతు లైన బిసి అభ్యర్థులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు.మేము తెలియజేసిన అన్ని విషయాలను సావధానంగా విన్న ప్రభుత్వ ప్రతినిధి,ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



సానుకూలంగా స్పందించి ప్రభుత్వం తోటి మాట్లాడి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు,వైస్ ప్రెసిడెంట్ తాడూరి పరమేష్,మాజీ అధ్యక్షులు వాకిటి నర్సింహారెడ్డి,సీనియర్ న్యాయవాది ఎస్సార్ బిక్షపతి,అదేవిధంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు ముశం చంద్రశేఖర్,రాం ప్రతిజ్ఞ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి..

## - బాధిత కుటుంబానికి రూ. 9 కోట్లు చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశం...

కాకినాడ జిల్లా అన్నవరం నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 12:-2009 జూన్ 13న కారులో అన్నవరం నుంచి రాజమహేంద్రవరం వెళుతుండగా ఢీకొట్టిన బస్సురూ. 9 కోట్ల పరిహారం ఇప్పించాలని సికింద్రాబాద్ మోటార్ యాక్సిడెంట్స్ ట్రైబ్యునల్‌లో కేసు వేసిన మహిళ భర్తరూ. 8.05 కోట్ల పరిహారం చెల్లించాలని 2014లో తీర్పుహైకోర్టులో సవాలు చేసిన ఆర్టీసీ యాజమాన్యంరూ. 5.75 కోట్లకు తగ్గించి తీర్పు చెప్పిన తెలంగాణ హైకోర్టుహైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసిన బాధిత మహిళ భర్తఆయనకు అనుకూలంగా తీర్పు చెప్పిన సుప్రీం ధర్మాసనంబస్సు ఢీకొనడంతో మృతి చెందిన మహిళ కుటుంబానికి 9 కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఏపీఎస్ ఆర్టీసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. లక్ష్మి నాగళ్ల అనే మహిళ అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. స్వదేశం వచ్చిన ఆమె 2009 జూన్ 13న భర్త, ఇద్దరు కుమార్తెలతో కలిసి కారులో అన్నవరం నుంచి రాజమహేంద్రవరం వెళు తుండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో లక్ష్మి మృతి చెందారు. ఈ నేపథ్యంలో తన భార్య మృతికి కారణమైన ఆర్టీసీ నుంచి రూ. 9 కోట్ల పరిహారం ఇప్పించాలని మృతురాలి భర్త శ్యాంప్రసాద్ నాగళ్ల సికింద్రాబాద్ మోటార్ యాక్సిడెంట్స్ ట్రైబ్యునల్‌లో కేసు వేశారు. వాదనలు విన్న ట్రైబ్యునల్ రూ. 8.05 కోట్ల పరిహారం చెల్లించాలని 2014లో ఆర్టీసీని ఆదేశించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ ఆర్టీసీ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. విచారించిన న్యాయస్థానం పరిహారాన్ని రూ. 5.75 కోట్లకు తగ్గించి తీర్పు చెప్పింది. అయితే, ఈ తీర్పును మృతురాలి భర్త సుప్రీంకోర్టులో సవాలు చేశారు. తన భార్య అమెరికాలో కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ చేసి, అక్కడ శాశ్వత నివాసిగా ఉందని, నెలకు రూ. 11,600 డాలర్లు సంపాదిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆమె మరణానికి కారణమైన ఆర్టీసీ నుంచి రూ. 9 కోట్ల పరిహారం ఇప్పించాలని కోరారు. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్




మిశ్రాలతో కూడిన సుప్రీం ధర్మాసనం నిన్న ఈ కేసును విచారించింది. బాధిత కుటుంబానికి అనుకూలంగా తీర్పు చెప్పింది. లక్ష్మి కుటుంబానికి రూ. 9,64,52,220 చెల్లించాలని ఏపీఎస్ ఆర్టీసీని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాటు

కాకినాడ, ఫిబ్రవరి 12 (నిజం ప్రతినిధి):మార్చి 17 నుంచి ఏప్రిల్ 01 వరకు జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లాలో సజావుగా జరిగేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో రెగ్యులర్ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలతో పాటు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం పదోవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై డీఆర్వో జె.వెంకటరావు..రెవెన్యూ, పాఠశాల విద్య, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, జిల్లా పరిషత్, పోలీస్, ట్రెజరీ, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయతీ, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష కేంద్రాలు, పరీక్ష పత్రాల స్టోరేజ్ పాయింట్లు, పోలీస్ బందోబస్తు, ఆర్‌టీసీ బస్సుల ఏర్పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై ఈ సందర్భంగా ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి17 నుంచి ఏప్రిల్ 01వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాల్లో 28,963 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ప్రశ్నాపత్రాలు స్టోరేజ్ నిమిత్తం 25 పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మార్చి 17 నుంచి 28 వరకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించే పదోతరగతి (ఓపెన్ ఎస్ఎస్‌సీ) పరీక్షలు, మార్చి 03 నుంచి 15 వరకు ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని డీఆర్వో తెలిపారు. ఈ పరీక్షలలు అన్ని జిల్లాలో సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమని చర్యలు చేపట్టాలన్నారు. రెగ్యులర్ పదో తరగతి పరీక్షలతో పాటు ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం పూట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓపెన్ ఎస్ఎస్ఏసీ, ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో 8873 మంది విద్యార్థులకు 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసేమన్నారు. స్టోరేజ్ కేంద్రాల నుంచి పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గర నుంచి జవాబు పత్రాలను తిరిగి పోస్ట్ ఆఫీస్ కు పంపేవరకు ప్రతి విషయంలోనూ వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, పరీక్ష అనంతరం తిరిగి ఇళ్లకు చేరుకునేలా ఏపీఎస్ఆర్‌టీసీ సర్వీసులు నడపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య



శిబిరాలు ఏర్పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యం, పంచాయితీ శాఖల అధికారులను ఆదేశించారు. 144 సెక్షన్ అమలు, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ జేఎన్.వీ.భాస్కర రావు, జిల్లా విద్యాశాఖాధికారి పీ.రమేష్, డిప్యూటీ జెడ్పీ సీఈవో రామ్మోహన్, డీటీసీ కె.శ్రీధర్‌బీ పోస్టల్ పీఆర్ఐపీ కె.ప్రసాద్ రావు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వి.రాజశేఖర్, డీసీఈబీ సెక్రటరీ ఎం.వెంకటరావు, ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి పి.సాయివెంకట రమణ, ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

# స్వచ్ఛత గ్రీన్ లీఫ్ జిల్లా కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్

బాపట్ల (నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వం యొక్క గ్రామీణ నీటిసరఫరా %డ% పారిశుధ్య శాఖ, టూరిజం శాఖ తో కలసి, ప్రారంభించిన “స్వచ్ఛతా గ్రీన్ లీఫ్” విధానానికి సంబంధించి మొదటి జిల్లా కమిటీ సమావేశాన్ని, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ కలెక్టరేట్ కొత్త వీడియో సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ వారిచే నిర్మితమైన జిల్లా కమిటీ మరియు బాపట్ల డివిజన్, చీరాల డివిజన్, రేపల్లె డివిజన్ కమిటీలతో భేటీ నిర్వహించారు.జిల్లా కమిటీ లో కలెక్టర్ చైర్మన్ గాను, జిల్లపరిషత్ముఖ్యకార్యనిర్వాహనాధికారి, జిల్లా పంచాయతీ అధికారి సభ్యులు గాను, గ్రామీణ నీటిసరఫరా పర్యవేక్షక ఇంజనీర్ కన్వీనర్ గాను, జిల్లా టూరిజం అధికారి సభ్య కార్యదర్శి గాను ఉంటారు.డివిజన్ కమిటీ లో రెవిన్యూ డివిజన్ అధికారి చైర్మన్ గాను, డివిజనల్ అభివృద్ధి అధికారి, హెడ్ క్వార్టర్ మండల అభివృద్ధి అధికారి సభ్యులు గాను, గ్రామీణ నీటిసరఫరా ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కన్వీనర్ గాను ఉంటారు జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ,ఈ విధానంలో ఆతిధ్య సేవలు అందించే హెూటల్స్, హెూమ్ స్టేలు, లాడ్జిలు, ధర్మశాలలు మొదలగు వాటిలో పారిశుధ్య నిర్వహణ, మురుగునీటి నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ మొదలగు అంశాలకు సంబంధించి, హెూటల్స్ లాంటి సంస్థలను గుర్తించి, వాటిలో పని చేసేవారికి, పైన తెలిపిన వ్యర్థాల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమములు



నిర్వహించుట, మొదటి దశలో ఫిబ్రవరి 28 వ తేదీ నాటికీజరుగుతుంది అని, తర్వాత దశలో మార్చ్ 15 తేదీ నాటికి , సదరు సంస్థలు వ్యర్ధ నిర్వహణ సక్రమంగా నిర్వహించడం, తదుపరి వాళ్ళు గ్రీన్ లీఫ్ రేటింగ్ కు సరిపడేలా, వ్యర్థాల నిర్వహణ చేస్తున్నట్లు, డివిజన్ కమిటీటీలకు, తెలియచేయాలి. తర్వాత దశలో డివిజన్ కమిటీలు ఆయా సంస్థలను తనిఖీ చేసి, అక్కడ జరుగుతన్న వ్యర్థాల నిర్వహణను మూల్యాకనం చేసి, ఆ సంస్థకు గ్రీన్ లీఫ్ రేటింగ్ ను 1 వ లీఫ్, 3 వ లీఫ్, 5 వ లీఫ్ లలో ఒకదాన్ని ఇస్తూ, మార్చ్ 31 వ తేదీలోపు, జిల్లా కమిటీ కు సిఫారసు చేస్తారు.తర్వాత జిల్లా కమిటీ, డివిజన్ కమిటీల సిఫారసులను పరిశీలించి, వాటిలో కొన్నింటికి, ఏప్రిల్ 30 వ తేదీ నాటికి గ్రీన్ లీఫ్ రేటింగ్ ఇవ్వడం జరుగుతుంది.జాయింట్ కలెక్టర్ గారు, మొదటి విడతగా ప్రతి డివిజన్ లో హెడ్ క్వార్టర్ మండలం లో ఈ కార్యక్రమం చేపట్టాలనిఆదేశించారు.జిల్లాస్థాయిలోజిల్లాముఖ్యకార్యనిర్వాహ నాధికారులు, జిల్లా పంచాయతీ అధికారి, గ్రామీణ నీటిసరఫరా పర్యవేక్షక ఇంజనీర్ మరియు డివిజన్ స్థాయిలో రెవిన్యూ డివిజన్ అధికారులు, గ్రామీణ నీటిసరఫరా డి. ఈ. ఈ. లు ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మాజీ ఎంపీ హర్ష వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ ఐవి ఖండన...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 12: – గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పిడిఎఫ్ యుటిఎఫ్ సంఘాలను విమర్శిస్తూ మాజీ ఎంపీ హర్షకుమార్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐవి) తీవ్రంగా ఖండించారు.బుధవారం కాకినాడ యుటిఎఫ్ హోంలో మీడియా సమావేశంలో ఐవి మాట్లాడుతూ పిడిఎఫ్ ఎల్లప్పుడూ ప్రజా పక్షమేనన్నారు. పిడిఎఫ్ యుటిఎఫ్ అధికార కూటమికి అమ్ముడుపోయారని ఆధారాలు లేని ఆరోపణలు చేయడం ఆయన స్థాయికి తగదన్నారు. నామినేషన్ ప్రక్రియ ఎన్నికల నిబంధనల ప్రకారమే జరిగిందని, ఇతర అభ్యర్థుల సమక్షంలోనే డివి రాఘవులు నామినేషన్ రిటర్నింగ్ అధికారి ఆమోదించారని తెలిపారు. కులం ముద్రలు పుట్టుకతో అందరికీ ఉండవచ్చు కాని పిడిఎఫ్కి కుల పరమైన అభ్యర్థుల ఎంపిక గాని, కుల పరంగా ఓట్లు అభ్యర్థించడం గాని చేయదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలలో పిడిఎఫ్ ప్రచారం చేస్తుందన్నారు. డివి రాఘవులు 40 సంవత్సరాలు ఉపాధ్యాయ ఉద్యమంలో ఉన్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, కార్మిక, పెన్షనర్లు, వివిధ ప్రజా సంఘాల ఉద్యమాల్లో భాగస్వాములు అయ్యారని తెలిపారు. హర్షకుమార్ తన అభ్యర్థి గుణగణాలు, అర్హతలు ప్రజలకు చెప్పి ఓట్లు అడిగితే బావుంటుందన్నారు. పిడిఎఫ్ అభ్యర్థిపై హర్షకుమార్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని ఐవి హితవు పలికారు. ఈ సమావేశంలో ఐవితో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులందరూ ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయాలి

కాకినాడ, ఫిబ్రవరి 12 (నిజం ప్రతినిధి): జిల్లాలో రవాణా, నిర్మాణం తదితర శ్రామిక రంగాల్లో పనిచేసే అసంఘటిత కార్మికులందరూ ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదు పొందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రిక్షా, ఆటో, ట్యాక్సీ, లారీ వాహన రవాణా, ఇటుక బట్టీలు, కార్పెంటరీ, మేసినరీ , భవన నిర్మాణం తదితర రంగాల కార్మిక సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఈ రంగాల్లోని అసంఘటిత కార్మికులకు ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను జిల్లా కలెక్టర్ వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్ లో రిజిస్టర్ చేయడం ద్వారా సామాజిక భద్రతతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్మిక సంక్షేమ పథకాలు పొందేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ-శ్రమ్ పోర్టల్ నమోదైన ప్రతీ కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉచితంగా పొందవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సుమారు 6 లక్షల మంది కార్మికులు అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్నారని, వీరందరూ ఈ- శ్రమ్ పోర్టల్ లో రిజిస్టర్ అయ్యేవిధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. అసంఘటిత రంగాలలో వివిధ వృత్తుల్లో పని చేస్తున్న కార్మికులతో అనుబంధం ఉన్న ఆయా శాఖల అధికారులు ఈ నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టి, రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారుఈ పథకంలో చేరేందుకు 16 నుండి 59 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలని, ఆదాయపు పన్ను చెల్లించనివారు, ఎంప్లాయిస్ ప్రోవిడెంట్ ఫండ్ మరియు ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్సు సదుపాయం లేనివారు అర్హులన్నారు. వ్యవసాయ అనుబంధ ఉపాధులు, చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, నర్సరీలు, ఉద్యానవనాలు పనివారు, పాడిపరిశ్రమ, ఉమ్మడి వ్యవసాయదారులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, భవన నిర్మాణ రంగంలోని తాపీ, తవ్వకం, రాళ్లు కొట్టేపని, సెంటరింగ్, రాడ్ బెండింగ్, ప్లంబింగ్, సానిటరీ, పెయింటర్, టైల్స్, ఎలక్ట్రీషియన్, వెల్డింగ్, ఇటుక సున్నం బటీలు, రిగ్గర్లు, కాంక్రీట్ మిక్సర్, బావులు తవ్వడం, పూడిక తీత, టైలారింగ్, ఆటోమొబైల్, రవాణా రంగంలోని డ్రైవర్లు, హెల్పర్లు, చేతివృత్తులు, కులవృత్తుల ఉపాధి హామీ, ఆశా వర్కర్లు, స్వయంసహాయక సంఘాలు, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం పనివారు, తదితర అసంఘటిత రంగంలో పనిచేసే ప్రతీ ఒక్కరూ అర్హులని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ-శ్రమ్ పోర్టల్ నమోదుకు అవసరమైన సమాచారంతో దగ్గరలో గ్రామ, వార్డు సచివాలయాలు, కామన్ సర్వీస్ సెంటర్లలో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని, లేదా తమ మొబైల్ ఫోన్ ద్వారా %ఞఞ.వంష్ట్రఱ్ఱఎ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైటు లో వివరాలు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అసంఘటిత రంగంలో కార్మికులుగా పనిచేస్తున్నవారందరిని ఈ-శ్రమ్



పోర్టల్ నమోదు ప్రాముఖ్యతపై సంబంధిత శాఖల అధికారులు, ఆయా యూనియన్ నాయకులకు అవగాహన కలిగించి, మార్చి 31లోక నమోదు చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు. సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ బులిరాణి, పశు సంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ జె.సత్యవతిబీ గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, చేనేత శాఖ ఏడీ పెద్దిరాజు, జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం కృష్ణ కుమారి, అసిస్టెంట్ టూరిజం అధికారి వి.త్రిమూర్తులుబీ రిక్షా, ఆటో, ట్యాక్సీ, బ్రిక్స్, లారీ, కార్పెంటర్లు, భవన నిర్మాణ కార్మిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు ఆపాలను కోరుతూ కార్మికుల ఆందోళన

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 12:-కాకినాడ మెయిన్ రోడ్డు మధ్యాహ్నం భోజనం పథక కార్మికులు స్కూలు ఆయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా కన్వీనర్ నర్ల ఈశ్వరి, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి మాట్లాడుతూ,మధ్యాహ్న భోజన పథక కార్మికులకు ధరలకు అనుగుణంగా విద్యార్థి మెనూ ఛార్జిను 20 రూపాయలకు పెంచాలని, స్కూల్లో పనిచేసే శానిటేషన్ కార్మికులు వేతనాలు పెంచాలని రాజకీయ వేదిక నరకండి అక్రమంగా తరలించిన వారు విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిరుద్యోగులపై స్థానిక నాయకుల పెత్తనం పెరిగి రాజకీయ వేదింపులకు పాల్పడుతున్నారని, తమ కార్యకర్తలను నియమించుకునేందుకు పనిచేస్తున్న కార్మికులను తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల వండిన బిల్లులు విడుదల చేయక అప్పుల భారం పెరిగిపోతుందని,




ఇచ్చే 3 వేలు, 6 వేలు వేతనాలు కూడా నెలల తరబడి చెల్లించకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవలని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎప్పటికైనా మధ్యాహ్న భోజనం పథ కార్మికులను స్కూల్ ఆయాలా సమస్యలను పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.ఈ



ధర్నాలో స్కూల్ ఆయాలు కొప్పుశెట్టి కుమారి, సునీత, మేడిశెట్టి దేవి, పి పద్మ, వాసంశెట్టి సత్యవతి, మిడ్ డే మీల్ కు సంబంధించి, పి.సుబ్బలక్ష్మి, ఏ అనంతలక్ష్మి, అరుణ, పి.లలిత, ఎస్. సత్యవతి, డి సుబ్బలక్ష్మి, ఎల్.సీత తదితరులు.పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**- ముఖ్య అతిథి గ పాల్గొన్న కుంజ కుసుమాంజలి సూర్య**

కొత్తగూడ మండల రిపోర్టర్ ఫిబ్రవరి 12(నిజం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్ర%శీ% లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను కుంజ కుసుమాంజలి సూర్య కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ మహిళా నాయకురాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య. రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి మాజీ జెడ్పిటిసి పుష్పలత మాజీ సర్పంచ్ రణధీర్. కొత్తగూడ గ్రామ కమిటీ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య సుంకరబోయిన మొగిలి .లావణ్య వెంకన్న నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఇసుక తరలించడం చట్ట విరుద్ధం దీనిని అక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**- ఎస్సై గిరిధర్ రెడ్డి**



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 12 నిజం చెబుతాం గూడూరు మండలంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే సదరు వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయి...మండలంలోని వాగులు, కాలువల నుండి ముందస్తు అనుమతులు లేకుండా ఇసుక తరలించడం చట్ట విరుద్ధం...దీనిని అతిక్రమించి ఎవరు వ్యవహరించిన చట్టపరమైన చర్యలు తప్పవు... ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు 100 కు డయల్ చేసి సహకరించగలరు... పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తరలించేందుకు ఎవరు ప్రయత్నించవద్దని మనవి.

# మోడరన్ కాలేజీ జేఈఈ ర్యాంకర్స్ ని సత్కరించిన వాసంశెట్టి సత్యం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా ఇంచార్జ్.. ఫిబ్రవరి 12..నిజం చెపుతాం న్యూస్...మంగళవారం ప్రకటించిన జెఈఈ ఎంట్రన్స్ పరీక్షల్లో మోడరన్ జి.ఆర్.సి జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి రామచంద్రపురం పట్టణంలో అగ్రగామిగా నిలవడంతో పాటు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. దేగల శ్రీ అంజి 97.22, బల్ల జస్వంత్ 93.07,డి. నీరజ 88.88,పి. భారతి 88.31,జి. వి. సాయిదుర్గా 86.36,జి. భవాని 86.26,పి. కె. ఎస్. ఉదయ్ 85.75 ఎ. వివేక్ సత్య సాయి 82.11 పర్సెంటైల్ సాధించారని తెలిపారు వీరితో 70 పర్సంటైల్ పైన మరో నలుగురు విద్యార్థులు సాధించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి రావు తెలిపారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో బుధవారం జరిగిన అభినందన సభలో విజేతలను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ... అతి తక్కువ ఫీజులతో అత్యున్నత జాతీయస్థాయి ర్యాంకులు సాధిస్తున్న మోడరన్ విద్యార్థులు నియోజకవర్గ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ఇటువంటి ఘనత సాధించిన మోడరన్ విద్యాసంస్థల అధినేత జి. వి. రావు అభినందనీయులని అన్నారు.ఈ సందర్భంగా లయన్ జి. వి. రావు మాట్లాడుతూ..... గ్రామీణ స్థాయి విద్యార్థుల సమాహారమైన తమ మోడరన్ జూనియర్ కాలేజీలో ఇటువంటి అత్యుత్తమ స్థాయి పర్సంటైల్ సాధించడం ఆనందదాయకం అన్నారు.ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ.. 90 పర్సంటైల్ దాటి ఇద్దరు, 85 పర్సంటైల్ దాటి ఎనిమిది మంది,మొత్తం మీద 70 పర్సంటైల్ దాటి 14మంది సాధించి జేఈఈ అడ్వాన్స్ కి అర్హత సాధించినట్లు పేర్కొన్నారు.అలాగే ఏప్రిల్ నుంచి ప్రారంభం కాబోయే జెఈఈ రెండో సెషన్ కి ప్రణాళిక బద్ధంగా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. అతి తక్కువ ఫీజులతో



అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న సంస్థగా తల్లిదండ్రులు, విద్యావేత్తలు, పట్టణ ప్రముఖులు తమ సంస్థను అభివర్ణించడం తమకు మరింత ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు.

# గ్రామదేవత బొడ్రాయి తల్లిని దర్శించుకున్న డాక్టర్ వివేక్, పల్లవి





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, ( నిజం న్యూస్ ).మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోనీ గ్రామ దేవత బొడ్రాయి తల్లిని దర్శించుకున్న కిసాన్ పరివార్ సి ఈ ఓ డాక్టర్ వివేక్, పల్లవి. కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజలు కు గ్రామ దేవత బొడ్రాయి తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పట్టణము అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వారితో పాటు మహబూబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్ , ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ , మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, ఎల్ ఎస్ ఓ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్ , కిసాన్ పరివార్ సిరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్, రామ్మూర్తి నాయక్,శంకర్ నాయక్ తదితరులు.

# సిపిఎం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి గిరిజన నేతల ముకుమ్మడి రాజీనామా... !!

**- సాదుల శ్రీనివాస్ నియంతృత్వ ధోరణి నచ్చాక బయటికి వెళ్తున్నాం.**

**- రాజీనామా చేసాక సస్పెండ్ చేస్తే పరువుదావా కేసు వేస్తాం.**

**- మాలోతూ శాంతి కుమార్ నాయక్, కెలోత్ సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్.**

**- సిపిఎం పార్టీలో సామాజిక న్యాయం కోరుకునే సాదుల శ్రీనివాస్ గిరిజన వ్యక్తులను వెళ్లగొట్టడం పట్ల తీవ్రంగా మండిపడ్డ మాజీ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు శాంతి కుమార్ నాయక్.**

**- కేవలం కంగన్ హాల్ లో ప్రోపరెటర్ పేరు పెట్టినందుకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గా నన్ను వెళ్ళగొట్టారు బికెలోత్ సాయి కుమార్ నాయక్ (మాజీ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి).**

**- మహాసభలో ప్రతినిధులు మొత్తం ఏకగ్రీవంగా ఎన్నుకున్నా లంబాడి బిడ్డ ను అవమనపరచడం తో బయటికి వచ్చా - - గుగులోతు సూర్య ప్రకాష్(మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్).**

**- డోర్నకల్ మండల కార్యదర్శిగా పని చేసి జిల్లా కేంద్రానికి రానివ్వకుండా నాకు అడ్డుపడ్డాడు సాదుల శ్రీనివాస్. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా శ్రీకాంత్.**

**- గుగులోతు సూర్య ప్రకాష్ జరిగిన అన్యాయాన్ని తీవ్రంగా ఖండిస్తున్న - ఎస్ఎఫ్ఐ మాజీ తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు సురేష్ బాబు.**

**- మాజీ ఎస్ఎఫ్ఐ నేతలకు అన్ని విధాలుగా అండగా నేనుంటా - కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లాలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సామాజిక వర్గాల పట్ల చూపిస్తున్న తీవ్ర వివక్ష ఈరోజు మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నట్లు మాలోతు శాంతి కుమార్, కే లోతు సాయికుమార్, గుగులోతు



సూర్యప్రకాష్ ప్రకటించారు.అనంతరం వారు మాట్లాడుతూ, సిపిఎం పార్టీలో ఒక నియంతలాగా వ్యవహరిస్తూ సామాజిక వర్గాల బిడ్డలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ఎదవనివ్వడం లేదని, ప్రశ్నించే వారందరినీ సస్పెండ్ చేస్తున్నారని వారు తెలిపారు.పదవి మీద వ్యామోహం అని సూర్య ప్రకాష్ పై దుష్ప్రచారం చేస్తున్న సిపిఎం పార్టీ నేతలకు ఒకటే చెప్తున్నాం, పదవి మీద వ్యామోహం మాకు కాదని కేవలం సాదుల శ్రీనివాస్ కు వుందని, ఆ కుర్చీని 30 సంవత్సరాల నుండి వదలడం లేదని తెలిపారు.సాదుల శ్రీనివాస్ నియంతృత్వ వైఖరి నచ్చక మేము రాజీనామా చేస్తున్నామని, రాజీనామా తర్వాత బహిష్కరిస్తే పరువు దావకేసు వేస్తామని హెచ్చరించారు.సిపిఎం పార్టీ మానుకోట లో పెరగాలంటే సాదుల శ్రీనివాస్ ను తక్షణమే పార్టీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# మందుబాబులకు అడ్డాగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



బయ్యారం:ఫిబ్రవరి. 12.(నిజం చెపుతాం )బయ్యారం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రులు మందుబాబులకు అడ్డాలుగా మారాయి,వైద్యం అటకెక్కినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.చీకటైతే చాలు మందు బాబులకు ఆసుపత్రి ఆవరణలో సిట్టింగ్ చేసే అడ్డాలుగా మారాయి. గుర్తు




తెలియని వ్యక్తులు మద్యం సేవించి సీసాలు, ఆసుపత్రి ఆవరణలో ఎక్కడ పడితే అక్కడే పడేస్తున్నారు.అక్కడికి వస్తున్న రోగులు మద్యం సీసాలు చూసి విస్మయం వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గంధంపల్లి, కొత్తపేట పంచాయతీ పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో సిబ్బంది,వైద్యులు 12 గంటల వరకు పని చేయవలసి ఉన్నా ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియడం లేదని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోవడంతో రాత్రి సమయమైతే మందుబాబులు ఆసుపత్రి ఆవరణలో తిష్ట వేసి,మద్యం తాగుతు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# ఎం పీపీఎస్ నర్సాతండా,నాగారం తండా పాఠశాలలో టీషర్ట్స్ ల పంపిణీ



బయ్యారం:ఫిబ్రవరి. 12.(నిజం చెపుతాం )బయ్యారం మండలం,నర్సా తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నర్సా తండా, నాగారంతండ ఎంపీపీస్ పాఠశాలలో విల్ పవర్ యూత్ అసోసియేషన్ తరపున పిల్లలకు టీ షర్ట్స్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విల్ పవర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్య మాంగునాథ్ రాథోడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని చిన్నతనంలోనే పిల్లలను ప్రోత్సహించడం ద్వారా విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాగలరని, పిల్లలకు ఎలాంటి సమస్యలు వచ్చినా విల్ పవర్ యూత్ అసోసియేషన్ ద్వారా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. సెక్రటరీ బాణోత్ శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.భవిష్యత్ లో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ముందు ఉండి పరిష్కరిస్తామని అన్నారు. ఇంకా ఇలాంటి కార్యక్రమాలను మున్ముందు జరిగిస్తూ పిల్లలలో మరింత ఉత్తేజాన్ని కలిగించే విధంగా తోడ్పతామని అన్నారు.ఈ పంపిణీ కార్యక్రమానికి సహకరించిన ప్రధాన ఉపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయులు భావ్ సింగ్, అరుణ్ కుమార్, భాస్కర్, కిరణ్ సింగ్ ఉపాధ్యాయులకు విల్ పవర్ యూత్ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శాంత కుమారి, తండ పెద్దలు భూక్యా లక్ష్మనాయక్, నునావత్ బాలాజీ, గుగులోత్ పంతు,గూగులోత్ శ్రీనివాస్, భూక్యా శంకర్,విల్ పవర్ యూత్ సభ్యులు సాయికుమార్, గణేష్, మధు, సాయి నెహ్రూ, సాయి లిఖిత్, అంజి, అఖిల్, సాగర్, సుమన్, గాంధీ, చరణ్, నాగేష్, కిరణ్ వెంకటేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి



**- కమిటీ నాయకులు బానోత్ నెహ్రు నాయక్**

కొత్తగూడ మండల రిపోర్టర్ ఫిబ్రవరి 12(నిజం న్యూస్ )జాతిని జాగృతం చేసి బంజారాల ఇలావేల్పు అయినా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా ఈ నెల 21 న కొత్తగూడ మండల కేంద్రం లోని సేవాలాల్ మహారాజ్ సెంటర్ లో నిర్వహిస్తున్నట్లు సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహణ కమిటీ నాయకులు బానోత్ నెహ్రు నాయక్ తెలిపారు. బుధవారం మండల కేంద్రం లో జయంతి నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం ఎంపీడీఓ గారిని కలిసి అధికారికంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. మండల కేంద్రం లోని ఇల్లందు రహదారిలో ఉన్న సేవాలాల్ మహారాజ్ సెంటర్ స్థలాన్ని పరిశీలించారు. ఈ నెల 21న జరుగు జయంతి కార్యక్రమానికి ప్రతి తండా నుండి పెద్దలు, జాతి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు యువకులు హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమం లో నిర్వహణ కమిటీ నాయకులు రావోజీ నాయక్, హరిలాల్ నాయక్, రూప్ల నాయక్, రవి నాయక్, రాజన్న,పరమేశ్, రమేష్,సంతోష్, యాకస్వామి, సురేష్, గోపీచంద్,నరేష్, అశోక్, మహేందర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు

# బిజేపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**- ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రియల్ 12(నిజం న్యూస్ )ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం లో భాగంగా నర్సంపేట నియోజకవర్గం లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కన్వీనర్స్ కట్ల రామచందర్ రెడ్డి మరియు గుడిపూడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు వన్నాల శ్రీరాములు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సంపేట ఎమ్మెల్సీ ఇన్చార్జ్ చాడ శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి జిల్లా ఎమ్మెల్సీ ఇంచార్జి లిబైరి మురళి కృష్ణ పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి శ్రీ పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించమని ఉపాధ్యాయులను అభ్యర్థించ వలసింది గా కార్యకర్తలను



పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో... రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి తడక అశోక్



మరియు సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, వనపర్తి మల్లయ్య నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు మరియు కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూడాలి

**-పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

తొర్రూరు ఫిబ్రవరి 12 (నిజం చెప్పుతాం)రాబోయే వేసవికాలంలో తొర్రూరు మున్సిపాలిటీ ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు పట్టణంలోని హరిపిరాల రోడ్డులో ఉన్న మంచినీటి బావి, తొర్రూరు పెద్ద చెరువు వద్ద ఉన్న మంచినీటి బావులను సందర్శించి తాగునీటి వనరుల స్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొర్రూర్ మున్సిపాలిటీ ప్రాంత ప్రజలు వేసవికాలంలో తాగునీటి కొరతకు గురికాకూడదనే లక్ష్యంతో ముందుగా చర్యలు తీసుకుంటున్నామని నీటి వనరుల సంరక్షణ మెరుగైన నిర్వహణ సరైన సరాపర కోసం ప్రభుత్వం నిరంతరం



కృషి చేస్తుందన్నారు. అవసరమైతే మరిన్ని తాగునీటి వనరులను అభివృద్ధి చేయాలని నీటి సరాఫరాను సమర్థవంతంగా నిర్వహించాలని,వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా, నీటి నిల్వ తగ్గకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యుడు నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్,ధరావత్ సోమన్న, దొంగరి శంకర్, కిషన్ యాదవ్, మహమ్మద్ జలీల్, అలువాల సోమయ్య, ముద్దసాని సురేష్, వెంకన్న యాదవ్, రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్, చీదిరాల రవి, ప్రవీణ్ నాయక్, రమేష్ నాయక్, అల్లం చిన్న కొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాటక శ్రేయోభిలాషులకు నవ చేతన బుక్ హౌస్ మార్గదర్శి

**- తమ్మెర లక్ష్మీనరసింహారావు మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు**

తొర్రూరు ఫిబ్రవరి 12 (నిజం చెప్పుతాం)తొర్రూరు డివిజన్ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనం ముందు నవ చేతన బుక్ హౌస్ ను ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు తమ్మెర లక్ష్మీనరసింహారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ చేతన్ పబ్లికేషన్ బుక్ హౌస్ ను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సహాయ సహకారాలతో పబ్లికేషన్ ప్రారంభించి , ప్రజాపక్షం పత్రికను, పుస్తకాలను, వివిధ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంచుతూ, పాఠక లోకానికి, విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించుకునేలా నవచేతన పబ్లికేషన్ ఉపయోగపడుతుందని అన్నారు. నవచేతన విజ్ఞాన పబ్లికేషన్ విద్యార్థి లోకానికి పాఠకులకు విజ్ఞానాన్ని పెంపొందించడానికి గత చరిత్రలను మరిచిపోకుండా ముద్రిస్తూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవటం కోసం దోహదపడుతుందంటలో సందేహం లేదు. నేను స్వయంగా ప్రతి సంవత్సరం నా వంతు బాధ్యతగా పదివేల రూపాయల బుక్స్ ను తీసుకోవటమే కాకుండా, ప్రతినెల సందర్శించడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సందర్శించిన వారిలో లయన్. రాజేందర్ రెడ్డి పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, లయన్ యాదగిరి రెడ్డి, తుమ్మేటి వెంకట్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు చిదరాల నవీన్ కుమార్, లయన్ సారథి వెంకన్న, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, లయన్ తమ్మెర వీరభద్రరావు, సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కొత్తపెల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు కే సుధాకర చారి ,సిపిఐ



మండల కార్యదర్శి బందు మహేందర్, పేర బోయిన కిరణ్ కుమార్, గణపురం లక్ష్మణ్, ముదరబోయిన వెంకన్న, బానోతు నరసింహ తదితరులు సందర్శించారు.

# రోడ్లపై గజ్జి కుక్కల బెడద- ప్రజలకు పెరుగుతున్న ప్రమాదం...

**- బయట విసిరే కోళ్ల వ్యర్థాలతో పెరిగిన సమస్య...**

**- అధికారుల నిర్లక్ష్యం %-% ప్రజల ప్రాణాలకు ముప్పు...**

**- సమస్యకు పరిష్కారం %-% తక్షణ చర్యలు అవసరం..**

**- కుక్కల నివారణ మున్సిపల్, పంచాయతీ అధికారులు గజ్జి కుక్కలను పట్టి నిర్దేశిత ప్రాంతాల్లో ఉంచాలి.**

**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్..**



బయ్యారం :ఫిబ్రవరి. 12.- (నిజం చెపుతాం )మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బయ్యారం బ్రిడ్జి వద్ద రోడ్లపై తిరిగే గజ్జి కుక్కలు వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారాయి. కోళ్ల వ్యర్థాలను అక్కడే పడేయడం వల్ల కుక్కలు ఆచోటే గుంపులుగా చేరి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ కుక్కలు రోగాల బారిన పడి ఊహించని ప్రమాదాలను కలిగించే అవకాశం ఉంది. వాహనదారులకు ఇవి అడ్డుగా రావడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

**కుక్కల బెడద %-% ప్రమాదంలో ప్రజలు..**

ప్రతి రోజూ వందలాది ప్రజలు, వాహనదారులు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నారు. గజ్జితో బాధపడుతున్న కుక్కలు ఆకలితో రోడ్డుపై తిరుగుతూ ప్రయాణికులపై దాడి చేసే స్థితికి చేరుకున్నాయి. పాఠశాలకు వెళ్లే పిల్లలు, వృద్ధులు వీటి బారినపడే ప్రమాదం ఎక్కువగా ఉంది. ఇప్పటికే పలువురు కుక్కల కాటుకు గురైనట్లు నివేదికలు చెబుతున్నాయి. అయినప్పటికీ, సంబంధిత అధికారులు ఈ సమస్యపై తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కుక్క కాటు వల్ల వచ్చే**



**జబ్బులు %-% అప్రమత్తంగా ఉండాలి.. ప్రజలు ఆందోళనలో %-% అధికారుల నిర్లక్ష్యం..**

స్థానికులు పలు మార్లు గ్రామపంచాయతీకి ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.



బానోత్ దేవేందర్, పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి, ఈ విషయంపై స్పందిస్తూ, "అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలి. ప్రజలు, వాహనదారులు, పిల్లలు రక్షితంగా ఉండేందుకు చొరవ తీసుకోవాలి. గజ్జి కుక్కలను పునరావాస కేంద్రాలకు తరలించి, టీకాలు వేయించి నియంత్రణలోకి తేవాలి" అని డిమాండ్ చేశారు.

**కుక్కల బెడదను తగ్గించేందుకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాలి...**

స్థానికులు అధికారుల స్పందన కోసం ఎదురు చూస్తున్నారు. మరింత ఆలస్యమైతే ఈ సమస్య తీవ్రమై మరిన్ని ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి గజ్జి కుక్కల బారి నుంచి బాటసారిలకు విముక్తి చేకూర్చేలా కృషిచేసి వచ్చే పోయే బాటసారిలకు సహకరించాలని కోరారు. బయ్యారం మండలంలో ఉన్నతాధికారులు తక్షణమే ఈ యొక్క విషయంపై స్పందించాలి స్పందించని యెడల ఉద్యమాని మరింత ఉధృతం చేస్తామని వారు డిమాండ్ చేశారు.

# మున్నూరు కాపుల ఐక్యత వర్ధిల్లాలి

**-మండల అధ్యక్షులు పూర్ణ చందర్.**



బయ్యారం: ఫిబ్రవరి. 12.(నిజం చెపుతాం )సమగ్ర కులగణనలో మున్నూరు కాపులకు సర్కారు తీవ్ర అన్యాయం చేసిందని, ఉద్దేశపూర్వకం గానే తమ జనాభాను తక్కువ చేసి చూపిందని బయ్యారం మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కలకోటి పూర్ణ చందర్ ఆరోపించారు.ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 17, 23వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర సన కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో బయ్యారం మండలంలోని మున్నూరు కాపు కులస్తులందరు తప్పక పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో తమ జనాభా 27 లక్షలు ఉంటే తాజా కులగణనలో 13 లక్షలే ఉన్నట్లు లెక్కలు చూపారని మండిపడ్డారు.ప్రస్తుతం తమ జనాభా సుమారు 40 లక్షలకు పైగా ఉంటుందన్నారు. బీసీ సమగ్ర కులగణన కోసం రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు.

# శ్రీ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం కోసం విరాళం అందజేసిన ఉప్పునూతల కళ శంకర్

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 12 నిజం చెప్తాతా%శీ% గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి దూపకుంట గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణ కోసం మా వంతు సహాయం సహకారం ఎప్పటికీ ఉంటుందని ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికై గాడేపల్లి గ్రామానికి చెందిన ఉప్పునూతల కళ శంకర్ గుడి నిర్మాణం కోసం పదివేల ఒక వంద పదహారు రూపాయలు గుడి నిర్మాణం కొరకై గుడి కమిటీకి నగదు పూర్వకంగా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఉప్పునూతల జగన్ మాట్లాడుతూ దుప్పకుంట గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం కోసం నా వంతు సహాయం చెయ్యడం జరిగింది అంతేకాకుండా ముందు ముందు కూడా నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు దూపకుంట గ్రామ ప్రజలకు ఎల్లవేళలా శ్రీ



ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కత్తెర శాల కుమారస్వామి సీనియర్ జర్నలిస్టు బరుపట్ల శ్రీనివాస్ చింతపట్ల యాదగిరి రాజనాల మాధవరావు తదితరులు పాల్గొన్నారు

# సంత్ శిరోమణి గురు రవిదాస్ జయంతి వేడుకలో బీఎస్పీ అసెంబ్లీ కమిటీ




నాగర్ కర్నూల్ రిపోర్టర్ 12 (నిజం చెపుతం )నేడు నాగర్ కర్నూల్ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో సంత్ శిరోమణి గురు రవిదాస్ గారి 648వ జయంతి కార్యక్రమం నాగర్ కర్నూల్ బస్టాండ్ కూడలిలో నిర్వహించడం జరిగింది. ఇ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, జిల్లా ఇంచార్జ్ పృథ్వీరాజ్, అసెంబ్లీ అధ్యక్షులు సి.కళ్యాణ్, తెల్కపల్లి మండల అధ్యక్షులు బాలనాగులు, నాయకులు నాగార్జున్, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎక్సైడ్ అమరాన్ బ్యాటరీ షాప్ ప్రారంభోత్సవం



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 12 నిజం చెప్తాతా%శీ% గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 17 డివిజన్ పరిధి గాడేపల్లి గ్రామానికి చెందిన పసునూరి ప్రశాంత్ హనుమకొండలోని నూతన ఎక్సైడ్ అమరాన్ బ్యాటరీ షాప్ ఏర్పాటు చేయడం షాప్ ఓపెనింగ్ కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కడదెల రాజు యాదవ్ కడదెల కట్ట స్వామి యాదవ్ నూతన షాపును ప్రారంభించి షాపు యొక్క యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ 17వ డివిజన్ నాయకులు పసునూరి ఎల్లయ్య పసునూరి కోటి పసునూరి రమేష్ పసునూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కుదేలైన గ్రామాలు

**- రేషన్ కార్డులు, ఇండ్ల నిర్మాణాలకు వేలాదిగా దరఖాస్తులు**

**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 12 (నిజం చెపుతాం)పదేళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నీ కుదేలయ్యాయనీ, నేడు గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం, రేషన్ కార్డుల కోసం వేలాదిగా దరఖాస్తులు ఇస్తున్నారని నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు చేసి ఉంటే ప్రజలు ఇంత ఇబ్బందులు పడేవారు కాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పూర్తిస్థాయిలో అందిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు.పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం నియోజకవర్గ పరిధిలోని గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలంలో ఆయన పర్యటించి, బి టిరహదారుల నిర్మాణాలకు, గ్రామాలలోని ఎస్సీ కాలనీలలో సిసి రహదారుల నిర్మాణాలకు, డ్రైనేజీల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు భూమి పూజలు చేశారు.తాడిపర్తి, చెన్నూర్,బుద్దారం, పోలికేపహాడ్, కర్ణమయ్యకుంటతండా, తల్పునూర్, రేవల్లి నాగాపూర్, శానాయిపల్లి, బండరావిపాకుల, అనంతపురం, ఏదుల, చీర్కపల్లి గొల్లపలల్లి,చెన్నారం, కేశంపేట, ఏదుట్ల. గోపాల్పేట్, జయన్న తిరుమలాపూర్, మున్ననూరు గ్రామాలలో పర్యటించారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ కాలనీలా బలోపే దానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఈ క్రమంలోనే ప్రభుత్వం మంజూరు చేసిన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులకు తాను ప్రారంభాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం బేస్మెట్ లెవెల్ లో ఉన్న ఫోటోలను ఆన్లైన్లో అప్లోడ్ చేసిన నాలుగు, ఐదు రోజులు లక్ష రూపాయలు నిధులు వారి వారి ఖాతాలలో జమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గ్రామ గ్రామాన మహిళలతో గ్రామస్తులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు.అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ఇందిరమ్మ రాజ్యంలో ఎవరు ఇబ్బంది పడకుండా ఉంటారని



ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయని ఆయన వారికి భరోసా కల్పించారు.కార్యక్రమంలో ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, జయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్వతాలు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ఆయా మండలాల అధికారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు యూత్ సిద్ధం కావాలి

**- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- గ్రామాలలో యూత్ కాంగ్రెస్ ఉత్సాహంగా పని చేయాలి**

**- కాంగ్రెస్ విజయానికి యూత్ శక్తివంచన లేకుండా కృషి చేయాలి**

**- యూత్ కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 12 నిజం న్యూస్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు యూత్ కాంగ్రెస్ సిద్ధం కావాలని యూత్ కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడుడొచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలంతా సిద్ధంగా ఉండి సత్తా చాటాలన్నారు. గ్రామ గ్రామాలలో యూత్ కాంగ్రెస్ ఎంతో ఉత్సాహంగా పని చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి యూత్ కాంగ్రెస్ నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేసి సత్తా చూపాలన్నారు. ప్రజా సంక్షేమం,అభ్యున్నతి కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రూ.500 బోనస్, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర పథకాలను గడపగడపకు తీసుకెళ్లి వివరించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ గెలుపుకు నాంది పలుకుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే ప్రతి ఒక్కరు విజయం సాధించేందుకు యూత్ కాంగ్రెస్ సైనికుల్లా శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండి ఉత్సాహంగా పని చేయాలని ఆయన కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఆర్వోలదే కీలక పాత్ర

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 12 (నిజం చెపుతాం)బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఎంపీటీసీ, జెడ్పీటిసి ఎన్నికల నిర్వహణ కోసం ఆర్వోలు, ఏఆర్వోలకి ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జెడ్పీటిసి ఎన్నికల కోసం 17 మంది ఆర్వోలు, ఎంపీటీసీ ఎన్నికల కోసం 53 మంది ఆర్వోలు, మరో 53 మంది ఏఆర్వోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల ప్రక్రియ నుంచి కౌంటింగ్ వరకు ఆర్వోలది కీలకపాత్ర ఉంటుందని, ఏ చిన్న పొరపాటుకు తావు ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు నామినేషన్లు సమర్పించినప్పుడు, సంబంధిత డాక్యుమెంట్లు, వివరాలు అన్నీ సక్రమంగా ఉన్నాయో లేవో చూసుకోవాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థికి ప్రతిపాదిత వ్యక్తుల హాజరు, వారి వివరాలు, నామినేషన్ స్థానికత వివరాలు, నామినేషన్ ఫీజు సక్రమంగా తనిఖీ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో క్లరికల్ పొరపాట్లు జరగకుండా



చూసుకోవాలన్నారు. తప్పనిసరిగా, అభ్యర్థుల సమక్షంలోనే స్క్రూటీని నిర్వహించాలని చెప్పారు. ఎన్నికల నిబంధనలన్నిటిని నామినేషన్ల ప్రక్రియలో తూచా తప్పకుండా పాటించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియలో కారణం లేకుండా నామినేషన్లను తిరస్కరించడానికి వీలు లేదన్నారు. నామినేషన్లను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను పేర్కొనాలని



సూచించారు.గురువారం పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఆర్వోలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, శిక్షణకు వచ్చే వారందరూ సకాలంలో హాజరుకావాలని, లేనిపక్షంలో షోకాజ్ నోటీసులు జారీ చేయబడతాయని చెప్పారు. జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి ,ఏవో భాను ప్రకాష్, ఎన్నికల సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 12 నిజం న్యూస్ ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, దొంగతనంగా పాలేరు వాగు నుండి ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని, అట్టి ట్రాక్టర్ డ్రైవర్ లు అయినా, . భధవత్ హరికృష్ణ తండ్రి లింగన్న గ్రామం. వెంకంపాడు.కొంపల్లి మహేష్ తండ్రి వెంకన్న గ్రామం బావోజి గూడెం.భూక్య చంటి తండ్రి దీప్లా గ్రామం ఆనకట్ట తండా %సి/శీ% అజ్మీర తండా.ముదిరెడ్డి సురేష్ తండ్రి అశోక్ రెడ్డి, గ్రామం. బాలిని ధర్మారం లపై కేసు నమోదు చేసి నాలుగు ట్రాక్టర్లు స్వాధీనం చేసుకోనైనది.

# సైబర్ నేరస్తుల ముఠా కీలక నిందితుడి పట్టివేత

**- రూ,4 లక్షల నగదు, 6 సెల్ పోన్లు స్వాధీనం**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 12 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండలం పొలికేపాడు గ్రామానికి చెందిన కావలి శివుడు,శివ 5/0 భీమయ్య వయస్సు: 28 సంవత్సరాలు, కులం: బోయ, వృత్తి: వ్యవసాయం సొంత బావమరిది పొలికిపాడు గ్రామస్తుడైన మండ్ల వెంకటేష్ 3/0 శాంతయ్య, తన ఫోన్ నెంబర్: కు ఎవరో గుర్తుతెలియని వ్యక్తి అనే ఫోన్ నెంబర్ నుంచి ఫోన్ చేసి నీకు ధథని లోన్ సర్వీసెస్లో లోన్ పొందేందుకు అర్హత సాధించివారు మీకు లోన్ అవసరం ఉందా అని అడగగా, అప్పుడు ఫిర్యాది బామ్మర్ట్ అవసరం ఉంది అని చెప్పాగా, వారు ఫిర్యాది బామ్మర్ది వెంకటేష్ వివరాలు అన్నీ తీసుకుని లోనే మంజూరు అయినది. లోన్ డబ్బులు మీ అకౌంట్ లోకి జమ కావాలంటే మీరు ఇన్సూరెన్స్, జీఎస్టీ, టీడీఎస్ మరియు ప్రాసెస్సింగ్ చార్జీలు ముందుగానే కట్టవలసి ఉంటుంది అని చెప్పినారు, వారు చెప్పేది నిజమేనని అతని బావమరిది నమ్మి, అతని బ్యాంక్ అకౌంట్ పనిచేయందున ఫిర్యాది వద్దకు వచ్చి నాకు లోన్ మంజూరు అయింది, అందుకు కొన్ని డబ్బులు కట్టవలసి ఉంది. లోన్ డబ్బులు వచ్చాక నీకు తిరిగి చెల్లిస్తానని చెప్పి, ఫిర్యాది ఎస్బిఐఅకౌంట్ నంబర్: నుంచి తేదీ: 29.11.2024 నాడు మధ్యాహ్నం అందాజ ఒంటిగంట సమయంలో విడతల వారీగా గుర్తు తెలియని వ్యక్తి పంపిన క్యూఆర్ కోడ్లకు ఫోన్ పే ద్వారా 5250/-, 5000/-, 2250/-, 9435/-, 5000/-, 5200/- , : 32,135/-పంపించినాడు, అయినా గాని నిందితులు ఇంకా డబ్బులు పంపమని ఆడుగుచుండగా ఫిర్యాది కి అనుమానం వచ్చి తెలిసిన వారి ద్వారా సైబర్ పోర్టల్ 1930 కు ఫోన్ చేసి జరిగిన విషయం తెలుపగా, వారు గుర్తు తెలియని సైబర్ నేరస్తుల ద్వారా మోసపోయారని తెలియజేయాగా గోపాలపేట పోలీస్టేషన్ కు వచ్చి పిర్యాదు చేశారు , పోలీస్టేషన్లో క్రైమ్ నెంబర్ - 12/2025 యు ఎస్ 318 (4) బిఎన్ఎస్, సెక్షన్ 66 (డి)ఐటీ సెక్షన్ కేసు నమోదు చేశారుసదరు, ధని లోని యాప్ ల ద్వారా మోసపోయిన సైబర్ ఫిర్యాదులు రాష్ట్ర స్థాయిలో పెద్ద మొత్తం లో నమోదు కాగా, ఇట్టి ఫిర్యాదుల విచారణలో భాగంగా గోపాలపేట పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసు విచారణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి, షిఖా గోయల్, ఐపీఎస్ డిజిపి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్, ఐపీఎస్ ., ఆధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వి. రత్నం వనపర్తి సీఐ, కృష్ణయ్య , గోపాలపేట ఎస్సై నరేష్ , సైబర్ క్రైమ్ ఎస్సై, రవి ప్రకాష్, జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది మరియు జిల్లా పోలీసు సిబ్బంది ఉమ్మడిగా దర్యాప్తు చేసి తేదీ 20-1-2025 నాడు 55 మంది సైబర్ నేరస్తులను గుర్తించి, తేదీ, 20.01.2025 నాడు ఏ 1. ముదావత్ నరేష్ నాయక్ తండ్రి కంద్యా నాయక్, ఏ 2, ముదావత్ వెంకటేష్ నాయక్ %వా/శీ% కంద్యా నాయక్, ఏ 3, ముదావత్ చందు నాయక్ తండ్రి భావు నాయక్ అనే ముగ్గురిని ఆరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.పరారీలో ఉన్న మిగతా నిందితుల గురించి పక్క సమాచారం తో ఈ రోజు తేదీ 12.02.2025 నాడు సూర్తి తాండ లోని నిందితుడు కట్రావత్ వెంకటేష్ తండ్రి రెడ్యా నాయక్ పొలం దగ్గరకి వెళ్ళి, కాట్రవత్ వెంకటేష్ ని అదుపు లోకి తీసుకొని విదారించగా అతను తాను చేసిన నేరం ఒప్పుకున్నాడు. తాను మరియు తమ తండా, కనకపూర్ తండాలకు చెందిన వాళ్ళతో కలసి ఒక టీం గా ఏర్పడి కోలకతా, ఢిల్లీ మరియు పాట్నా లలో ఉంటూ బీహార్



రాష్ట్రానికి చెందిన పంకజ్ కుమార్ యాదవ్, అంకిత్ యాదవ్ గురూజీ, రాహుల్ పాశ్వాన్, దీపక్ కుమార్, సునీల్ కుమార్, షంబూ, కార్తీక్ మరియు వివేక్ కుషవాహ మరియు వారి సహచరులు చెప్పినట్లుగా సైబర్ నేరాలకు పాల్పడుతూ డబ్బులు సంపాదించినాడు. అట్టి మొత్తం డబ్బులను అతని విలాసవంతమైన జల్సాలకు వాడుకున్నాడు మరియు ఆదేవిదంగా కొంత మందికి అట్టి డబ్బులలో నుంచి అప్పుగా కూడా ఇవ్వడం జరిగింది.పట్టుకున్న నిందితుడు తాను సైబర్ నేరాలు చేసి కమీషన్ రూపంలో ఇప్పటి వరకు దాదాపు పది లక్షల రూపాయల నరకు సంపాదించినాడు, అందులో నుంచి 4 లక్షల రూపాయలను పోలీస్ వారు స్వాదీనం చేసుకున్నారు, మిగిలిన డబ్బులను తన స్వంత అవసరాలకు మరియు ఇంటి అవసరాల నిమిత్తం ఖర్చు చేసినట్లుగా ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి సిఐ కృష్ణయ్య, సైబర్ క్రైమ్ ఎస్సై,రవి ప్రకాష్,, ఫైబర్ క్రైమ్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చిల్కానగర్ చౌరస్తాను సుందరీకరిస్తాం కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 (నిజం చెబుతాం) చిల్కానగర్ చౌరస్తాను సుందరీకరణ చేయుటకు అన్ని చర్యలు చేపడతాం కార్పొరేటర్ బన్నాలచిల్కానగర్ డివిజన్లోని చిలుకానగర్ చౌరస్తాలో స్వామి వివేకానంద విగ్రహానికి పెయింటింగ్ కూలిపోయిన ప్రహరీ గోడ, నూతన గేట్, మెట్లు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, వివేకానంద యువక్ సంఘం అధ్యక్షులు ఈరేలి రవీందర్ రెడ్డి వారి కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు జిహెచ్ఎంసి నుండి 95 వేల రూపాయల వ్యయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు వివేకానంద యువక సంఘ అధ్యక్షులు రవీందర్ రెడ్డి వారి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో డి ఈ వినెల్ గౌడ్, ఏఈ వినీత్ రావు, నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి, అశోక్ చారి ,సుందర్, చిలువేరు సత్యనారాయణ, ప్రసాద్ చారి, మొదలగువారు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ 2025 సభ్యత నమోదు కార్యక్రమం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 (నిజం చెబుతాం)మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో సిపిఐ పార్టీ 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమును సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డి.జి సాయిల్ గౌడ్ మరియు జిల్లా సహాయ కార్యదర్శులు జి దామోదర్ రెడ్డి ఉమా మహేష్ లో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మీరు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు జరుపుకోవడం భారతదేశంలోనే మొట్టమొదటి పార్టీని అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ముఖ్యంగా కార్మికులకు మరియు కర్షకులకు బడుగు బలహీన వర్గాల కోసం 100 సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తూ శ్రామికుల కోసం కర్షకుల కోసం వారి హక్కుల కోసం పోరాడుతూ 100 వసంతాలు పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా భారతదేశంలో ఉన్న అన్ని వర్గాల కోసం వారి హక్కుల కోసం పోరాటాలు నిరంతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జె లక్ష్మి, మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు వి.బి బాలరాజ్, కే ప్రమీల. సిహెచ్ మాధవి. కే మహాలక్ష్మి, బి ఐలయ్య, బాపరాజు, ఇస్తారి, సోమరాజు, భొందయ్య, ఉప్పలయ్య,, మహేశ్వరి, జ్యోతి, నీలిమ, , అందాలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బండారి కుటుంబ సభ్యులను పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 (నిజం చెబుతాం)ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల మరణించడం తో బుధవారం సైనిక్ పురి లోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డి ని, కుటుంబ సభ్యులని పరామర్శించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బి ఆర్ ఎస్ యువ నాయకులు జయసింహ,ఈ సందర్భంగా వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు..

## బిజెపి మహిళా మోర్చా ముఖ్య నాయకుల సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 ( నిజం చెబుతాం ) బిజెపి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు, సంగారెడ్డి జిల్లా ప్రభారి శిల్పా రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కి ముఖ్యఅతిథి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి పటాన్చెరు అసెంబ్లీ ప్రభారి శ్రీనివాస్ సంగారెడ్డి ప్రభారి సుధా కృష్ణారెడ్డి ఉపాధ్యక్షులు వెంకట్ నరసింహ రెడ్డి ప్రధాన కార్యదర్శి కొల్కూర్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర జిల్లా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ స్టేడియంలో సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025

**- నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత సీపీ సుధీర్ బాబు ఐపిఎస్**

**- రాజీవ్ గాంధీ స్టేడియంలో ఈ నెల 14 %ఒ% 15 తేదీల్లో రోజుకు రెండు టీ20 మ్యాచ్ లు**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 (నిజం చెబుతాం)పదకొండవ సీజన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025లి క్రికెట్ పోటీలలో భాగంగా ఈ నెల 14 %ఒ% 15 తేదీల్లో ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రెండు రోజుల పాటు జరగనున్న టీ20 మ్యాచ్ ల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాజీవ్ గాంధీ ఉప్పల్ స్టేడియంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ సీసీఎల్ నిర్వాహకులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం అధికారులు, జిహెచ్ఎంసి, విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో పాటు ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్, రిజర్వ్ పోలీసు వంటి వివిధ పోలీసు విభాగాలు నుండి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ.. ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్ ల శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావటం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న అన్ని రకాల క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులకు, ఇతరులకు ఇచ్చే పాసుల జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్బి డీసీపీ జి. నరసింహ రెడ్డి, ఎస్ఓటి డిసిపి రమణ రెడ్డి, ట్రాఫిక్ డిసిపి మల్లారెడ్డి, హెడ్ క్వార్టర్ డిసిపి శ్యాం, మల్కాజ్గిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, అడిషనల్ డిసిపి సిఎస్డబ్ల్యు ఏసిపి శ్రీనివాసరావు, మల్కాజ్గిరి ఏసిపి చక్ర చక్రపాణి, సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణు వర్ధన్ ఇందూరి బృంద సభ్యులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో మాఘ పౌర్ణమి పూజలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 ( నిజం చెబుతాం)ఉప్పల్ బాగాయత్ లో స్వయంభూగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా విశేష , కుంకుమార్చన పూజలు జరిగాయి, అనంతరం ఆలయ అర్చకులు చిర్ర సుమన్ శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలతో ఆశీర్వాదాలు అందజేశారు, సంతుష్ట గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ గౌని శివకుమార్ గౌడ్ ఆడికోపుల సతీష్ మాట్లాడుతూ ప్రతి పౌర్ణమికి మా సంస్థ ద్వారా బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో మాఘమాసా పౌర్ణమి ని పురస్కరించుకొని అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు, మూడు మాసాల నుండి మైసమ్మ దయ చేత కంటిన్యూ చేస్తున్నావని అన్నారు, ఈ కార్యక్రమంలో వర్ధుల బుజేందర్ జన్ని మహేష్ వీరబోయిన బాలకృష్ణ గౌడ్ సునీల్ ఆలయ కమిటీ కంచ మీది శివయ్య, కమ్మ లక్ష్మణ్ షామీర్పేట వినోద్ రెడ్డి మరిపెడ రమాకాంత్ రెడ్డి విదిన కవి సుధాకర్ పొట్లూరి ఉపేందర్ శామీర్పేట రాకేష్ రెడ్డి, రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి, ఏలూరు నరసింహారెడ్డి భక్తులు ఏం చంద్రారెడ్డి లెక్కల అంజిరెడ్డి సురేష్ మహిళా భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆశీర్వాదాలు తీసుకున్నారు

## తీర్థయాత్ర లో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి

**- నాచారం చేరుకున్న మృత దేహాలకు నివాళులు అర్పించిన ఎంపీఆర్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12( నిజం చెబుతా%ళ%) తీర్థయాత్రకు వెళ్లి వస్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. నాచారంలోని పలు కాలనీలకు చెందిన వారి ఇళ్లకు పరమేశ్వర్ రెడ్డి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బుధవారం నాచారం కు చేరుకున్నసురకంటి మల్లారెడ్డి ,రాంపల్లి రవి కుమార్, బోరం పేట సంతోష్, కల్యూరి రాజు, సోమవరం శశి కాంత్ మృతదేహాలకు పరమేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ రెడ్డి,నాచారం డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్,రామ్ రెడ్డి అశ్వద్ధామా రెడ్డి ,మహేష్ యాదవ్ ,మామిడాల సంతోష్ రెడ్డి గదా క్రాంతి ,శ్రవణ్ ,చిల్కు నరేష్ , శ్రీనివాస్ రెడ్డి ,కృష్ణ రెడ్డి ,బోలెం నరేష్ ,భారతమ్మ ,లీలా పాల్గొన్నారు

## 24 వ జాతీయస్థాయి కరాటే -కుంపు పోటీలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం




నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 ( నిజం న్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 16 న జరగబోయేటటువంటి 24 వ జాతీయస్థాయి కరాటే %ఒ% కుంపు పోటీలకు స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్టు డ్రాగన్ షోటో ఖాన్ కరాటే దు స్పోర్ట్స్ కరాటే అధ్యక్షుడు షిహాన్ సలాం బిన్ ఉమర్ తెలిపారు. బుధవారం సివిఆర్ భవన్ లో శాసన సభ్యురాలు చిట్టెం పర్ణిక రెడ్డి ని కలిసి ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించినట్లు షిహాన్ సలాం బిన్ ఉమర్ తెలిపారు. ఇట్టి పోటీలకు తప్పకుండా హాజరవుతానని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.డ్రాగన్ షోటో ఖాన్ కరాటే దు స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి 24వజాతీయ స్థాయి కరాటే పోటీలలో దాదాపుగా 11 రాష్ట్రాల నుంచి కరాటే, కుంపు విద్యార్థులు రానున్నారని,ఈ కరాటే పోటీలు నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి ప్రక్కన ఉన్న ఎస్. ఆర్.గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరాటే వైస్ ప్రెసిడెంట్ కే.అంజన్ ప్రసాద్, సెక్రటరీ షేక్ అబ్దుల్ సలాం, చీఫ్ ఎగ్జామినర్ సి. అంబ్రేష్, టోర్నమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ సలీం, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అశోక్, తాయప్ప, ధర్మేంద్ర అనిల్ , శివకుమార్, మొహియుద్దీన్ , నవీన్, శ్రీనివాసులు, అక్షర, సూర్య, శ్రీ వెన్నెల పాల్గొన్నారు.

# జవహర్‌నగర్‌లో కూల్చివేతలు...

**- గుడిసెలను కూల్చి వేయడంతో చిన్న పిల్లలతో బాధితులు.**

**- మహిళలను ఈడ్చుకెళుతున్న పోలీసులు.**

**- కొద్దిగా సమయమిస్తే.మేమే ఖాళీ చేస్తాం సారూ!**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12 (నిజం చెబుతా%ళ%)బాధితుల వేడుకోలు.. కనికరించని అధికార యంత్రాంగం.పొట్టకూటి కోసం ఇక్కడకు వచ్చాం. చిన్న గుడిసెలో తల దాచు కుంటున్నాం. కొద్దిగా సమయం ఇస్తే మేమే ఖాళీ చేసేస్తాం సారూ. అని వేడు కొన్నప్పటికీ అధికారులు కనికరించలేదు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని దేవేందర్‌నగర్‌లో అక్రమ నిర్మాణాలు అని ఇళ్లను పోలీసుల బందోబస్తు మధ్యన రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మంగళవారం కూల్చివేశారు. అద్దు పద్ద బాధితులను పోలీసులు పక్కకు నెట్టి కూల్చి వేతలను కొనసాగించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే తాము ముందుకు వెళుతున్నామని కాప్రా డిప్యూటీతహసీల్దార్ సత్యనారాయణరావు తెలిపారు.టైం ఇస్తే మేమే వెళ్తాం,పొట్ట కూటి కోసం ఇక్కడికి వచ్చి చిన్న గుడిసెలు వేసుకొని కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాం. మాకు చిన్న పిల్లలు ఉన్నారు. రెండురోజులు సమయం ఇవ్వండి. మేమే వెళ్లి పోతాం. అంటూ కూలీలు అధికారులను వేడుకున్నా కనికరించలేదు. డబ్బున్న పెద్దల ఇళ్లకు రోజుల తరబడి సమయం ఇస్తారు. మాకు కొద్ది సమయం కూడా ఇవ్వ లేరా అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. అయినా వారు పట్టించుకోలేదు. వారి ఇంటి సామగ్రిని బయటపెట్టి, పోలీసు బందోబస్తు మధ్య మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఇళ్లను కూల్చివేశారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 ( నిజం న్యూస్) నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది. దీన్ని సందర్ పి డి ఎస్ యూదామరగిద్ద మండల అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన ఇప్పటికీ విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో విద్యాశాఖకు 17% నిధులను కేటాయిస్తానని చెప్పి 7%నిధులు మాత్రమే కేటాయించి విద్య రంగాన్ని పట్టించుకోకపోవడం సిగ్గు చేటు అన్నారు.విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదలచేయాలి అన్నారు. బడ్జెట్ కేటాయింపులలో విద్య రంగానికి 30% నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ లేని పక్షాన మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి స్థానిక ఎం ఈ ఓ ఆఫీస్ లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నవీన్, అశోక్, తోపాటు నాయకులు అనిల్, ప్రశాంత్, నీలేష్ పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 ( నిజం న్యూస్ )నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గౌతమ్ హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్స గ్రూపులలో ఒక వర్గానికి కించపరిచే విధంగా పోస్టులు పెట్టరాదని, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తున్నారని, ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

# గృహిణి మమత ఆత్మహత్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 12( నిజం చెబుతాం )బుధవారం ఉదయం 6 గంటల సమయంలో ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద నివసించే మమత కాన్వార్ భర్త చందన్ సింగ్ వయసు 31 సంవత్సరాలు వృత్తి గృహిణి సొంత గ్రామం రాజస్థాన్ రాష్ట్రం మమతకు 15 సంవత్సరాల క్రితం వివాహం జరగగా 13 సంవత్సరాల బాబు మరియు తొమ్మిది సంవత్సరాల పాప సంతానం కలరు, మృతురాలికి ఇంటిదగ్గర నివసించే పుట్ట రాకేష్ గౌడ్ తండ్రి వెంకట్ రావు వయసు 30 సంవత్సరాలు వృత్తి ఫోటోగ్రఫీ నివాసం హనుమ సాయి నగర్ కాలనీ ఉప్పల్ అనే వ్యక్తితో పరిచయం ఉన్నది ఇట్టిపరిచాన్ని ఆసరాగా తీసుకున్న రాకేష్ గౌడ్ మమతను మానసికంగా శారీరకంగా వేధింపులకు గురి చేసేవాడు అదేవిధంగా నిన్న అనగా తేదీ 11 -2-25 నాడు రాత్రి సుమారు 11 గంటల సమయంలో మమత ఇంటికి వచ్చి మమతతో గొడవపడి ఆమె గురించి అందరికీ చెడుగా చెప్పి ఆమె పరువు తీస్తానని ఆమెను భయబ్రాంతులకు గురి చేయడంతో మమత తాను ఉంటున్న ఇంటి బెడ్ రూమ్ లోని సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది రాకేష్ గౌడ్ యొక్క మానసిక శారీరక వేధింపులు మరియు భయబ్రాంతులకు గురి చేయటం వలన మృతురాలు ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలు మమత భర్త చందన్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయిస్తున్నారు

# ప్రేమపేరుతో యువతిపై పెట్రోల్ పోసి హత్యాయత్నం చేసిన యువకుడు



హుజూర్ నగర్ ఫిబ్రవరి 12 నిజం చెపుతాం న్యూస్ కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్న హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ముత్తయ్య ఏఎస్ఐ లు బలరాం రెడ్డి, సురేందర్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై ముత్తయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లా బోనకల్ మండలం మొటమర్రి గ్రామానికి చెందిన సుందర్ ప్రమోద్ కుమార్ అనే వ్యక్తి అదే గ్రామానికే చెందిన తన స్కూల్ జూనియర్ యువతి(23)ని కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తుండడంతో ఆ యువతి 3 నెలల నుండి హుజూర్ నగర్ పట్టణంలోని తన మేనమామ ఇంటి వద్ద ఉంటూ కోదాడ రోడ్డకు గల దీపెన్ ఏఐ ఆఫీస్ నందు ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంది. కాగా సోమవారం మద్యాహ్నం 02.30 గంటల సమయంలో సదరు యువతికి ఫోన్ చేసి మాట్లాడాలని రమ్మని కోరగా ఆమె ఆఫీస్ నుండి బయటకు రాగా తనను ఎందుకు ప్రేమించడం లేదని ఆమెతో గొడవపడి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్లో ఉన్న పెట్రోల్ ఆమెపై పోసి చంపడానికి ప్రయత్నించినట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంబించినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడి వద్ద నుండి ద్విచక్ర వాహనాన్ని సెల్ ఫోన్, పెట్రోల్ బాటిల్ స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై వెల్లడించారు.

# గంజి శివను పరామర్శించిన బీసీ సంఘం నాయకులు కుల బంధువులు

హుజూర్ నగర్ ఫిబ్రవరి 12 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజి చంద్రమౌళి కుమారుడు గంజి శివ పై ఇటీవల కొంతమంది దాడి చేయగా గాయపడిన గంజి శివ ను పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో ఉన్న అతని ఇంటికి వెళ్లి జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ కమిటీ , కుల బంధువులు, బుధవారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు, కుల బంధువులు మాట్లాడుతూ గంజి శివ పై జరిగినటువంటి దాడిని ఖండిస్తూ సమాజంలో ఇటువంటి సంఘటనలు సరైన విధానం కాదని బీసీలపై దాడులు చేస్తే సహించేది లేదని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరిగితే బీసీ అంతా ఐక్యమత్యంతో ఎదుర్కొంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, ఉపాధ్యక్షులు చేపూరు నరసింహ చారి, గౌరవ అధ్యక్షులు కోలపాటి వెంకటేశ్వర్లు, బండి నాగేశ్వరరావు డి కొండ వెంకటేశ్వర్లు రవికుమార్, మునిని రామయ్య, మునిని సాంబయ్య, శెట్టి శ్రీనివాస్, ఉదారి బద్రి, బోళ్ళ వెంకటేశ్వర్లు, మామిడి సోమయ్య, మోదాల నాగేశ్వరరావు, మోదాల వెంకటేశ్వర్లు, గుంటి యాదగిరి, కర్నే కృష్ణ, బోడ వెంకటేశ్వర్లు, నర్సింగ్ సత్యనారాయణ, వేముల వెంకటేశ్వర్లు, డి కొండ లక్ష్మీనారాయణ, అనీఫ్, వెంకటాచారి, ఆకారపు నరసింహ చారి, ఓరుగంటి మధు, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, తదితర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజారోహణ%శీ...




హుజూర్ నగర్ ఫిబ్రవరి 12 నిజం చెపుతాం న్యూస్హుజూర్ నగర్ స్వయంభుగా వెలిసిన ఫణిగిరి శ్రీ సీతారామచంద్రస్వామి వారికి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం



తెల్లవారుజామున ద్వజారోహణం వైభవంగా జరిగింది. మొదట విశ్వక్సేన ఆరాధన,ఆలయ శుద్ధి జరిగాయి. తదనంతరం ధ్వజపటాన్ని ద్వజస్తంభానికి అలంకరించి పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు నుంచి 15వ తారీకు వరకు గట్టు వద్ద స్వామి వారికి అనేక విశేష ఉత్సవాలను జరుకుతాయని ఈ.వో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఇట్టి సందర్భంగా సంతానం లేని దంపతులకు గరుడ ఆల్వార్లకు నివేదించిన ప్రసాదాన్ని దంపతులకు అర్చకులు అందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో, మామిడి పూల తోరణాలతో అలంకరించారు. పూర్వకాలం నుంచి కూడా స్థానిక రజక సంఘం భక్తులే బోయిలుగా స్వామీ వారి వాహనాలను తమ భుజాలపై గట్టు వద్దకు తీసుకువెళ్లడం అనాదిగా వస్తుంది. ఇట్టి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు సప్తస్వర శ్రీనివాస, అన్నమయ్య, గీతా గోవిందం భజన మండలి వారి భజన కార్యక్రమాలు, రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం వారిచే డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అర్చకులు, స్నానాచార్యులు, మహిళా భక్తులు, దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు, అన్నదాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చిలుకూరు శ్రీ బాలాజీ స్వామి వారి అర్చకులు శ్రీమాన్ రంగరాజన్ గారిపై దాడిని ఖండించాలి

చిలుకూరు రూరల్ న్యూస్ ఫిబ్రవరి 12( నిజం చెపుతాం )చిలుకూరు శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయం అర్చకులు శ్రీమాన్ రంగరాజన్ గారిపై జరిగిన దాడి చేసిన వారిని క్షమించరాదని, వారి పై చేసిన దాడిని ఖండిస్తూ వారికి మద్దతుగా మేమంతా కలిసి ఉంటామని, తెలంగాణ రాష్ట్రం శ్రీ వైష్ణవ సేవా సంఘం తో పాటు, మా సూర్యాపేట జిల్లా శ్రీ వైష్ణవ సేవా సంఘం అధ్యక్షుడు, శ్రీ మరింగంటి. వరదాచార్యులు, మరియు ప్రధాన కార్యదర్శి చించాపట్నం.రజనీకాంత్ ఆచార్య, కోదాడ నియోజకవర్గం నుండి శ్రీ వైష్ణవ సేవా సంఘం అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి వారిపై జరిపిన దాడి చేసిన వారందరినీ, వారి వెనుక ఉన్న పెద్దలు అందరినీ అరెస్టు చేయాలని, మన సంస్కృతి సాంప్రదాయాలు హిందు దేవాలయాల్లో, హిందూ ధర్మం గురించి , ఆలయాలు గురించి ఎంతో శ్రమకోర్చి కృషి చేసిన పెద్ద వారిని ఇంట్లో కి వెళ్లి దాడి చేయడం చాలా హీనమైన చర్య, ఈ దాడిని ఖండిస్తూ వారికి మద్దతుగా



మేమంతా ఉంటామని , ఇటువంటి దాడులు ఇంకా ముందు ముందు ఏ ఆలయాలు పైన, అర్చకులు పైన దాడి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్




చేస్తున్నాము. కోదాడ నియోజకవర్గం శ్రీ వైష్ణవ సేవా సంఘం అధ్యక్షుడు చించాపట్నం. రజనీకాంత్ఆచార్య, అర్చకులు, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం కాల్వొడ్డు చిలుకూరు గ్రామం కోదాడ.

# శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి

హుజూర్ నగర్ ఫిబ్రవరి 12 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ నియోజకవర్గ కన్వీనర్ గా మఠంపల్లి మండలము చెన్నాయపాలెం గ్రామానికి చెందిన బానోతు తులసి రామ్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న హుజూర్నగర్ నియోజకవర్గం గిరిజన నాయకులురాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆరాధ్య దైవం, సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15వ తారీఖున నిర్వహిస్తున్న క్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి కన్వీనర్ గా బానోతు తులసి రామ్ నాయక్, కో కన్వీనర్ గా తేజావత్తు సైదులు నాయకులు ఎన్నుకోవడం జరిగింది. రేపు 15వ తారీఖున జరిగే సంత్ శ్రీ సేవాలాల్ భోగ్ భండారో కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన నాయకులు భూక్యా మంజీనాయక్ మాట్లాడుతూ... ఫిబ్రవరి 15న జరిగేసంత్ శ్రీ సేవాలాల్ జయంతిని ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మన సేవాలాల్ వేడుకలను ఘనంగా, పార్టీలో కతీతంగా గిరిజనులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఎమ్మార్వో నాగార్జున రెడ్డి, మఠంపల్లి ఎమ్మార్వో లావూరి మంగా, గరిడేపల్లి ఎమ్మార్వో కవిత, పాలకీడు ఎమ్మార్వో కమలాకర్, మేళ్లచెరువు ఎమ్మార్వో పి.జ్యోతి, చింతలపాలెం ఎమ్మార్వో టి.సురేందర్ రెడ్డి.... అదే విధంగా అన్ని మండలాల ఎంపీడీవోలు, గిరిజన నాయకులు, ధరావత్ నవీన్ నాయక్, మాలోతు భీముడు నాయక్, తేజావత్ రవి నాయక్,ధరావతు రాజా నాయక్, భూక్యా నగేష్ రాథోడ్, రమావత్ నరి నాయక్, గుగులోతు శ్రీను నాయక్, భానోతూ భాస్కర్ నాయక్, అడ్వకేట్ ఇస్లావత్ బాలాజీ నాయక్, బానోతు వీటి నాయక్, భూక్యా చంద్రమౌళి నాయక్, పద్మాబాయి, మాజీ సర్పంచ్ లక్ష్మీబాయి, బానోతు సైదా నాయక్ ఆర్టీసీ, ధరావతు శౌరి నాయక్,కేలావతు మధు నాయక్, బానోతు భరత్ నాయక్, భానుతు శివ నాయక్, మాలోతు ప్రేమ్ నాయక్, ఉద్యోగ సంఘ నాయకులు శ్రీను నాయక్, భూక్యా గబ్రు నాయక్, భానుతు బాలాజీ నాయక్, భానుతు ఈశ్వర్ నాయక్,బానోతు రాజేష్ నాయక్,అజ్మీర వెంకటి నాయక్, ధరావతు రవీందర్ నాయక్ లెక్చరర్, మాలోతు సామ్య నాయక్, లావుడ్యా శ్రీను నాయక్,మూడ్ నగేష్ నాయక్, బానోతు రాజేష్ నాయక్, బానోతు బాల నాయక్, ధరావతు గోవిందు నాయక్, బ



సౌదాసోతూ కోటేశ్వ రావునాయక్, బిక్షం నాయకభూక్యా కృష్ణా నాయక్,డాక్టర్ మోహన్ రావు,హుస్సేన్ నాయక్,అజ్మీర నాగరాజు భూక్యా రవి నాయక్,రమావతు కోటి నాయక్, గుగులోతు వెంకటేశ్వర్లు నాయక్,రాములు నాయక్, సౌదాసోతు రవి నాయక్, మూడవతు యాంకు నాయక్,ఆర్.సైదా నాయక్, మాలోతు సైదులు నాయక్, ఎం.నాగు నాయక్,ఎం.శ్రీను నాయక్,ధరావత్ నరేందర్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

**- పదవీకాలం ముగిసి సంవత్సరమైనా పట్టించుకోని రాష్ట ప్రభుత్వం**

**- రాష్ట్రాలపై వివక్ష చూపుతున్న కేంద్ర ప్రభుత్వం**

**- సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్**

గరిడేపల్లి ఫిబ్రవరి 12 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం తుమ్మల సైదయ్య అధ్యక్షతన జరిగినది. బుధవారం రోజు జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ గ్రామాలకి గ్రామపంచాయతీలే పట్టుకొమ్మలు అని చెప్పుకునే పాలకులు గ్రామపంచాయతీ సర్పంచ్ పదవీకాలం ముగిసి సంవత్సరం దాటిన గ్రామపంచాయతీ ఎన్నికలను వదిలి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరపటం సరైనది కాదని



యాకూబ్ అన్నారు. మరో పక్క కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు వచ్చే నిధుల్ని రాష్ట్రాలపై వివక్షత చూపుతూ బిజెపి పరిపాలనలో ఉన్న రాష్ట్రాలకు మాత్రమే నిధులు ఇస్తూ బిజెపి ఇతర రాష్ట్రాలను పట్టించుకోకపోవడం మూలాన గ్రామాలలో నల్లాలు బీజింగ్ పౌడర్ డ్రైనేజీలు సీట్ లైట్లు చిన్నచిన్న రిపేర్లు లేక గ్రామీణ వ్యవస్థ కుంటుపడుతుందని యాకూబ్ అన్నారు. వెంటనే గ్రామ పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించాలని మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులు కూడా విడుదల చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని చెప్పి సంవత్సరం కాలవైన అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోసపాడు బిక్షం, మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి శ్రీనివాస్, తుమ్మల సైదయ్య, భూతం నాగరాజు, సోమయ్య, ఎల్లావుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దురాజుపల్లి పెద్దగట్టు జాతర పోలీసు బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**2000 మంది పోలీస్ బందోబస్తుతో పటిష్ట భద్రత.**
**68 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా.**
**దొంగతనాల నివారణకు పోలీస్ స్పెషల్ టీమ్స్.**
**మహిళల రక్షణకు షీ టీమ్స్ సిబ్బందిని, మహిళా సిబ్బందిని నియమించాం.**
**జాతర ప్రాంగణంలో బెట్టింగ్ లు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చర్యలు.**
**16 వ తేది తెల్లవారు జాము నుండి జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్లింపు.**
**జాతర నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశాం, ప్రజలు అందరూ కలిసిమెలిసి జాతర సంతోషంగా జరుపుకోవాలి.**
**సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఎస్పీ సూర్యాపేట జిల్లా**

కోదాడ రూరల్ న్యూస్, ఫిబ్రవరి 12 ( నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర రెండవ అతిపెద్ద జాతర దురాజుపల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవి, స్థానిక సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక ఎస్ఐ మహేశ్వర్ లతో కలిసి జాతర ప్రాంగణంలో పోలీసు భద్రత ఏర్పాట్లను, బందోబస్తు ఏర్పాట్లను, జాతర రూట్ మ్యాప్, గ్లోబల్ మ్యాప్ లను పరిశీలించారు.జాతరకు వచ్చే భక్తుల యొక్క వాహనాలు నిలపటానికి ఏర్పాటు చేసిన భారీ పార్కింగ్ ప్రదేశాలను, సిబ్బంది వసతి, జాతరకు వచ్చి పోయే మార్గాలు, జాతర ప్రాంగణంలో బారికెడ్ ల ఏర్పాటు, దేవస్థానం రక్షణ ను ఎస్పీ గారు పరిశీలించారు. జాతరకు వచ్చిపోయే అన్ని మార్గాలలో భక్తుల వాహనాల వల్ల, భక్తుల రద్దీ వల్ల ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. జాతర ప్రారంభమయ్యే 16వ తేదీ నుండి జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్లింపులు ఉంటాయని హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే వాహనాలను నార్కెట్ పల్లి వద్ద నల్గొండ మీదుగా మిర్యాలగూడ హుజూర్నగర్ కోదాడ వైపు మళ్లించడం చేస్తున్నామని అలాగే విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలను కోదాడ వద్ద హుజూర్నగర్ నల్గొండ వైపుగా మళ్లింపు చేస్తున్నామని తెలిపారు. వాహనాల మళ్లింపులు ఉంటాయి కాబట్టి వాహనదారులు ముందుగా గమనించాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జాతర నిర్వహణకు అన్ని ఏర్పాటు పూర్తి చేశాం, జాతర నిర్వహణకు అన్ని భద్రత చర్యలు తీసుకున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తారు, జాతరకు 2000 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట రక్షణ బందోబస్తు ఏర్పాటు చేశామని, ఇతర జిల్లాల పోలీసు సిబ్బందిని కూడా ఉపయోగిస్తున్నాము, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు దైవదర్శన సౌకర్యం కలిగించడం పోలీసు ముఖ్య విధి అని తెలిపారు. జిల్లా యంత్రాంగం, ఇతర శాఖలతో కలిసి పని చేస్తాము అని తెలిపినారు. జాతర ప్రాంగణంలో 68 సీసీ కెమెరాలతో నిఘా ఉంచామని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేసి 24 గంటలు నిఘా ఉంచుతామని తెలిపారు. దొంగతనాలు జరగకుండా పోలీస్ స్పెషల్ టీమ్స్, సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిబ్బంది, టెక్నికల్ టీమ్స్, క్రైమ్ కంట్రోల్ టీమ్స్ ను ఏర్పాటు చేశాం అన్నారు, ప్రత్యేక టీమ్స్ సిబ్బంది మఫ్టీలో తిరుగుతూ అనుమానితులను, కొత్త వ్యక్తులను గుర్తించి దొంగతనాల నివారణకు కృషి చేస్తారని తెలిపారు. మహిళల భద్రతకు సంభందించి షీ టీమ్స్ సిబ్బంది అందుబాటులో ఉంటారు, షీ టీమ్స్ సాధారణ భక్తుల్లాగా ప్రజల్లో కలిసిపోయి మహిళల పట్ల అసభ్యకరంగా ఎవరైనా ప్రవర్తిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. జాతర ప్రదేశంలో పోలీస్ కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని అత్యవసర సమయంలో పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవడానికి పోలీస్ హెల్ప్ లైన్ సెంటర్లను లేదా అందుబాటులో ఉన్న పోలీసులను సంప్రదించవచ్చని కోరారు. ఎవరైనా తప్పిపోయినట్లయితే కంట్రోల్ రూమ్ ద్వారా సహాయం పొందవచ్చు అని అన్నారు. చెరువు నిండుగా ఉన్నందున చెరువు వైపు ఎవరు వెళ్లకుండా భారీకెడ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పిల్లల, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి అన్నారు.ఎస్పీ గారి వెంట అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, సీఐ లు శ్రీను, రఘువీర్, వీర రాఘవులు, స్థానిక ఎస్సై మహేశ్వర్, ఎస్సై లు సాయిరామ్, శ్రీకాంత్, బాలు నాయక్, వీరయ్య, సిబ్బంది ఉన్నారు.

## సూర్యాపేట జిల్లా పాస్టర్స్ కమిటీ సమావేశం విజయవంతం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 12 నిజం చెపుతాం న్యూస్ బుధవారం హుజూర్ నగర్ పట్టణములోని సీయోను షాలేము ప్రార్ధన మందిరము నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ కమిటీ సమావేశం నియోజక వర్గ అధ్యక్షులు పాస్టర్ శామ్యూల్ గుండు ఆధ్వర్యములో విజయవంతముగా జరిగినది 150 మంది పాస్టర్లు పాలుపొందినారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ ను యెహోషాపాతును హుజూర్ నగర్ నియోజక క్రిష్టియన్ పాస్టర్స్ కమిటీకి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నంది పాటి శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కమిటి అధ్యక్షుడు మీసాల గోవర్ధన్,గౌరవ సలహ దారులు కాసర్ల శ్రావణ్ కుమార్,జనరల్ సెక్రటరీ సైమన్, ట్రెజరర్ శామ్యూల్ కిరణ్ చేతుల మీదుగా ఎన్నిక చేయబడిన వారికి నియామక పత్రాలు అందజేస్తూ ఎన్నిక చేయబడిన వారికి శుభాకంక్షలు తెలియజేశారు.జిల్లా అధ్యక్షుడు మీసాల గోవర్ధన్ మాట్లాడుతూ క్రైస్తవులు దైవసేవ మరియు సమాజ సేవ చేస్తూ అందరికీ మాదిరిగా జీవించాలని బోధించారు.ఈ కార్యక్రమంలో బిషప్ సుదర్శన్ ,ఆదాము, సంద్రపంగు ప్రసాద్, నతనీయేలు నాయక్,పౌలు రాజు శామ్యూల్ రాంబాబు,రూబేను,ఇస్సాకు,సాల్మన్ నాయక్ మరియు తదితరులుపాల్గొన్నారు

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ



హుజూర్ నగర్ ఫిబ్రవరి 12 నిజం చెపుతా న్యూస్ హుజూర్నగర్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు హుజూర్నగర్ గ్రామ వాసి కీర్తిశేషులు శ్రీమతి కొత్త శోభారాణి జ్ఞాపకార్థం వారి కుమారుడు కొత్త సిద్ధార్థ, మరియు కోడలు మల్లిక సుమారు 12 వేల రూపాయల విలువైన సౌండ్ సిస్టంను బాలికల ఉన్నత పాఠశాలకు బహుకరించితిరి. ఇట్టి సౌండ్ సిస్టం ను పాఠశాల నోడల్ ఆఫీసర్ శ్రీ బీరెల్లి. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద కి అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాఇనులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలి



తుంగతుర్తి ఫిబ్రవరి 12 నిజం చెపుతాం పాఠశాల విద్యార్థుల కష్టపడి చదివి మంచి మార్కులు సాధించినప్పుడే తల్లిదండ్రులకు పాఠశాలకు గుర్తింపు లభిస్తుందని తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం గుండ్ల సింగారంలో కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు , విద్యార్థిని లకు పంపిణీ చేయడం జరిగిందిసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ఉచితంగా వస్తున్న వనరులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధికి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,సభ్యులు మూడ్ మోహన్ నాయక్ మరికంటి అశోక్, నాగు, పాఠశాల టీచర్లు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## మున్నూరుకాపు నాయకుల ముందస్తు అరెస్ట్




నేరేడుచర్ల ఫిబ్రవరి 12 (నిజం చెపుతాం న్యూస్): తెలంగాణ జరిగిన కుల గనలలో మున్నూరు కాపుల జనాభాను తక్కువ చేసి చూపించధాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడించే కార్యక్రమాన్ని భగ్నం చేసే ప్రక్రియలో భాగంగా నేరేడుచర్ల పట్టణానికి చెందిన జిల్లా మున్నూరు కాపు నాయకులు ధూళిపాళ ధనుంజయ నాయుడు బాల వెంకటేశ్వర్లు కాలం నాగయ్య అంబటి నాగేశ్వరరావు వెన్న%శీ% సురేష్ లను ముందస్తు అరెస్టు చేసి తెల్లవారుజాము నుంచి పోలీస్ స్టేషన్లో ఉంచినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.అరెస్టులు మాకు ఏమీ కొత్త కాదని, అరెస్టులతో ఉద్యమాలను అడగదొక్కాలని చూస్తే మరింత లేస్తాయని జనాభా లెక్కల ప్రక్రియను ప్రజల ముందు ఉంచాలని సిఎస్ శాంతకుమారికి కుల గణన లెక్క ఇవ్వడం సరికాదని తక్షణమే బయటపెట్టి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని వారు డిమాండ్ చేశారు.

# పొనుగోడు లో వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



గరిడేపల్లి ఫిబ్రవరి 12 (నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో బుధవారం రోజున స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా వేకువ జామున సుప్రభాత సేవ తదుపరి ధ్రువమూర్తులకు అభిషేకము తదుపరి అలంకరణ ప్రాబోధిక ఆరగింపు ఉదయం, సుదర్శన హొమములు పూర్ణాహుతి తదుపరి కల్యాణ ఉత్సవంలో భాగంగా ఎదుర్కోల్లు, శ్రీ రుక్మిణి సత్య భామ సమేత వేణుగోపాల స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవము తదుపరి మంగళా శాసనాలు తీర్థ ప్రసాద వినియోగాల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం పొనుగోడు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ మేనేజర్ కొంకపాక మృత్యుంజయ శాస్త్రి అర్చకులు మరియు అధిక సంఖ్యలో పొనుగోడు గ్రామ ప్రజలు భక్తులు భక్తురాలు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి

**- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.**

నేరేడుచర్ల ఫిబ్రవరి, 12 ( నిజం చెపుతాం న్యూస్):ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకుప్రభుత్వాన్ని మా వాటా మాకు ఇవ్వాల్సింది అని డిమాండ్ చేశారు లక్ష డప్పులు వేల గొంతులు తో జరుగు సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కొరకై నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలో లక్ష డప్పులు వేల గొంతుల సన్నాక సాంస్కృతిక సభ సమావేశం ఏర్పాటు చేసి దండోరా ఉద్యమ చరిత్ర వివరించి ప్రతి ఒక్కరూ డప్పుతో సిద్ధపడి డాక్టర్ అయినా యాక్టర్ అయినా టీచర్ అయినా సంకలో డప్పు తీసుకొని తరలి రావాలి. నేరేడుచర్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ పిలుపునివ్వడం జరిగింది. అనంతరం గ్రామ మాదిగ ఉద్యోగ సంఘాలు పెద్దల సహకారాలతో లక్ష డప్పులు వేల గొంతుల సాంస్కృతిక సభ సిద్ధం చేయడం జరిగింది. ముఖ్య అతిథులు కళాకారుల బృందం సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ కోట వీరస్వామి మాదిగ ఇంజమూరి మల్లయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి చంద్రయ్య మాదిగ ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ నేరేడుచర్ల మండల అధ్యక్షులు గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎడవల్లి నరేష్ మాదిగ వనదాసు సునీల్ మాదిగ మండల పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కె ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఊట్కూరి సైదులు ఒగ్గు సైదులు వై నాగరాజు పి ఎర్రబాబు కొత్త పెల్లి ఏసు సిద్ధపంగా సైదులు ఏ శీను సోమయ్య కందుల రవి మట్టయ్య శీను నరేష్ గోపి వీరేందర్ చింటూ వెంకటకృష్ణ రాములు భాను నాగరాజు



రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్య వహిస్తే చర్యలు తప్పవు


**-వెలిముద్ర వేసి బియ్యం ఎక్కడైనా తీసుకోవచ్చు**
**-చౌక దుకాణ దారులు నిర్లక్ష్యం వహిస్తే తన దృష్టికి తీసుకురండి**
**-సివిల్ సప్లై డిటి,రాజు**



ఫిబ్రవరి12(నిజం న్యూస్)చౌక దుకాణ నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ రాజు పేర్కొన్నారు.బుధవారం నిజం న్యూస్ ప్రతినిధితో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలి ముద్రలు వేసి బియ్యం ఎక్కడైనా తీసుకోవచ్చునని అన్నారు.ప్రతి నెలలో 15 రోజుల పాటు చౌక దుకాణాలు తెరిచి ఉండాలని అన్నారు.ఈ15 రోజుల పాటు ఎప్పుడైనా బియ్యం పొందవచ్చని తెలిపారు.వేలి ముద్రలు పడని వారు అధైర్య పడకూడదని ఉన్నత అధికారులు సంప్రదించి బియ్యం పొందే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో డీలర్ వేలిముద్రల ద్వారా బియ్యం తీసుకునే వెసులుబాటు ఉందన్నారు.దానితో పాటు వృద్దులు ఐరిష్ ద్వారా బియ్యం పొందే అవకాశం సైతం ఉన్నట్లు పేర్కొన్నారు....చౌక దుకాణాల్లో అవకతవకలకు చోటు లేదని అవకతవకలకు పాల్పడినట్లు ఆధారాలు ఉంటే తమకు తెలియజెయ్యాలని కోరారు.

## టిప్పర్ మోటార్ సైకిల్. డీ.. వ్యక్తి మృతి

చర్లపిబ్రవరి 12( నిజం న్యూస్) మండల పరిధిలోని గోగుబాక గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో టిప్పర్ టిజి.04.టి1818 నెంబర్ గల టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో దుమ్మగూడెం మండలం జెడ్ వీరభద్రాపురం గ్రామానికి చెందిన కొమరం రాంబాబు(45) కాలు నుజ్జునుజ్జు కావడంతో అక్కడికక్కడే



మృతి చెందాడు. ఇచ్చాడు అక్కడికెక్కడికే మృతి చెందాడు. సమాచారాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని ఘటనను చూసి బోరున విలపించారు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం..




తల్లాడ ఫిబ్రవరి 12 (నిజం చెప్తాం) ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి కలెక్టర్ ఆఫీసులో అడిషనల్ కలెక్టర్ ను కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు హ్యూమన్ రైస్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఎనమల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ కోఆర్డినేటర్ అండ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చిన్న ఏసు మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ అను యాదవ్ మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఝాన్సీ మరియు లాయర్ స్ అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ నందు సూపర్డెంట్ ను మరియు నర్సింగ్ ను కలవడం జరిగినది హాస్పిటల్లో రోగులుకున్న హక్కుల పట్ల ప్రజలకు ఉన్న హక్కుల పట్ల హవేర్నెస్ మీటింగ్ ఏర్పాటు చేయుటకు అవకాశం ఇవ్వండి అని అడగగా వెంటనే కోర్టు జడ్జిస్ డాక్టర్స్ మున్సిపల్ కమిషనర్ తదితరులు అవకాశం ఇచ్చినటువంటి ఆంధ్రప్రదేశ్ అధికారులకు హ్యూమన్ రైస్ ఫౌండేషన్ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం

# అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్




బోనకల్, ఫిబ్రవరి 12 నిజం చెపుతా%శీ%:ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను బుధవారం సీజ్ చేసి పోటీస్ స్టేషనకు తరలించినట్లు తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ తెలిపారు.మండల పరిధిలోని లక్ష్మీపురం గుట్ట నుంచి జేసీబీతో అక్రమంగా




మట్టి తరలిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో తహసిల్దార్ పున్నం చందర్,ఆర్ఐ గూగుల్లోత్తు లక్ష్మణ్, రెవిన్యూ సిబ్బందితో కలిసి ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు.ట్రాక్టర్ డ్రైవర్లను విచారణ జరపగా వాటికి ట్రాక్టర్లకు సంబంధించిన పత్రాలు,మైనింగ్ అనుమతులు లేవని తేలడంతో పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విశ్వవిద్యాలయల స్వయంప్రతిపత్తిని కాపాడాలి

## - విద్యారంగంపై సోయిలేని రేవంత్ రెడ్డి సర్కార్....

భద్రాచలం ఫిబ్రవరి 12 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పి.డి. ఎస్.యు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలో మదర్ తెరిసా డిగ్రీ కళాశాలలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పి డిఎస్ యు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో విద్య హక్కు చట్టం నిర్దేశించిన ప్రమాణాలను 40597 ప్రభుత్వ పాఠశాలలో కేవలం ఆరు శాతం మాత్రమే కలిగి ఉన్నాయని నేషనల్ ఛాంపియన్ సర్వే తెలిపింది ప్రభుత్వ పాఠశాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం లేకుండా పోతుందని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ విద్య సంస్థలలో వరుస ఘటన జరిగిన పాలకులు మొద్దు నిద్ర వీడడం లేదు. రాష్ట్రంలో అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని మందలించే స్థితికి విద్యా వ్యవస్థ చేరింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి విద్యార్థులకు పోష్టికాహారం అందించడంలో రాజీ పడిన ప్రసక్తి లేదని, బాధితులపై చర్యలు తీసుకుంటానని ప్రకటించారని ఆయన అన్నారు. ప్రభుత్వ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ లో ఈ ఏడాది 40 సార్లు ఫుడ్ పాయిజన్ జరిగి 1040 మంది విద్యార్థుల ఆసుపత్రిలో చేరారు అని ఆయన అన్నారు. ఇప్పటివరకు మిస్ చార్జీలు కాస్మో చార్జెస్ విడుదల చేయక అనేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించుకోకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు విడుదల చేయక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వక పై చదువులకు అనేక ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న 7500 కోట్లుకు పైగా పెండింగ్లో స్కాలర్షిప్లను విడుదల చేయాలని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన అన్నారు. విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న విద్య రంగాన్ని బలోపేతం చేయాలని విద్య రంగానికి సరైన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, టీచింగ్, నాను టీచింగ్ పోస్టులు భర్తీ చేయడం వదిలేసారు . విశ్వవిద్యాలయాల్లో కనీస సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు




తీసుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . అమెరికాలో భారత పౌరులపై ట్రంపు చేసే దుశ్చర్యను దేశ ప్రజలంతా ఖండించాలని ప్రధానమంత్రి మోడీ స్పందించి భారత పౌరులకి రక్షణ కల్పించాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా విద్యాశాఖ మంత్రిని నియమించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ని విడుదల చేయకుండా కాలయాపన చేస్తే రాష్ట్రంలో మరో విద్యార్థి ఉద్యమం చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నీ ఆయన హెచ్చరించారు.

# చికెన్ తినొద్దు: కల్లూరు తాసిల్దార్ పులి సాంబశివుడు




కల్లూరు /ఫిబ్రవరి 12( నిజం న్యూస్) కల్లూరు మండలం లో కోళ్లకి సోకుతున్న వైరస్ బర్డ్ ఫ్లూ తీవ్రత అధికంగా ఉందని, కల్లూరు మండలానికి సరిహద్దు న ఉన్న యన్ టి ఆర్ జిల్లా తిరువూరు, గంపలగూడెం మండలాల



లో బర్డ్ ఫ్లూ అధికంగా ఉండడం వల్ల అధికారులు చికెన్ మరియు కోడి గుడ్లు ను తినొద్దు అని జారీ చేసిన విషయాన్ని తెలియ చేస్తూ,అలాగే కల్లూరు, వేంసూరు, పెనుబల్లి, తల్లాడ మండలం లో కూడా పలు కోళ్ల ఫామ్ ల లో కోళ్లు అధిక మొత్తంలో ఫ్లూ కారణంగా చనిపోతున్నాయనే వార్త తెలిసిన వెంటనే కల్లూరు మండలం ప్రజలకు కొంత కాలం వరకు చికెన్ మరియు కోడి గుడ్లకు దూరం గా ఉండాలని అలాగె తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్ల కల్లూరు మండల తహసీల్దార్ పులి సాంబ శివుడు తెలియచేసారు. అధికారుల ఆదేశాల మేరకు కల్లూరు గ్రామపంచాయతీ ఈవో నంది శెట్టి నాగేశ్వరరావు కోళ్ల విక్రయ దుకాణాలను సిబ్బందితో కలిసి పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.

# దేవరపల్లి పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహం ప్రతిష్ట





## - విగ్రహ దాత సకిన సుజాతకు పలువురు ప్రశంసలు

–చర్ల ఫిబ్రవరి 12( నిజంన్యూస్) మండల పరిధిలోని దేవరపల్లి పాఠశాలలో సకిన సుజాత తన సొంత ఖర్చులతో విగ్రహాన్ని కొని ఉపాధ్యాయులందరూ కలిసి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి. అనులక్ష్మి మాట్లాడుతూ సుజాత మేడం చరిత్ర గర్వించదగ్గ కార్యక్రమాన్ని నిర్వహించారని తాను పనిచేస్తున్న దేవరపల్లి పాఠశాలలో రూపాయలు 25 వేలు విలువైన విగ్రహాన్ని కొనుగోలు చేసి ఉపాధ్యాయుల అందరి సహాయ సహకారాలు తీసుకొని ప్రతిష్టింప చేయడం చాలా అభినందించవలసిన విషయమని ఆమె కొనియాడారు. ఈమెను స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహాలను ప్రతిష్టించి విద్యార్థులను చదువు పట్ల ఆకర్షించే విధంగా చూడాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా సకిన సుజాత మాట్లాడుతూ తాను చదువుకునే రోజుల నుండి సరస్వతి దేవి అంటే భక్తి శ్రద్ధలు ఉండేవని అందువల్లనే సరస్వతి కటాక్షం కలిగి నేను ఉపాధ్యాయురాలుగా సమాజంలో మెలగలుగుతున్నానని ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు క్రమశిక్షణ అలవాచుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ తెల్లం జగపతి ఉపాధ్యాయులు రామా జ్యోతి, బి తిరుమల, ఎస్ దుర్గాభవాని గ్రామ పెద్దలు తెల్లం రామారావు , విద్యార్థులు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సుద్దపల్లి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని నాయకుల వినతి




మాడ్గుల ఫిబ్రవరి 12 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలో వివిధ గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం,శంకుస్థాపనకు వస్తున్న నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి సుద్దపల్లి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేసి శాలువాతో సత్కరించి బోకే అందజేసినట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నరసింహ చెప్పారు. ఎంపీ,ఎమ్మెల్యేకు అందజేసిన వినతి పత్రంలో గ్రామ పరిధిలో వాగుపై బిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు,వింజమూరు చౌరస్తా నుండి ఆశీరెడ్డి పల్లి వరకు బీటి రోడ్డు మరమ్మత్తుల మంజురుకు, అదేవిదంగా ఎస్సీ కాలనిలో రేణుక ఎల్లమ్మ గుడికి ప్రహరీ గోడ నిర్మాణానికి నిధుల మంజూరుకు ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇవ్వగా, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి సుద్దపల్లి గ్రామ పంచాయతీ నుండి వాగు వరకు అండర్ డ్రైనేజీ నిర్మాణానికి నిధుల మంజూరుకు 50లక్షలు,ఎస్సీ కాలనీ,బీసీ కాలనీలో 20 లక్షలు సీసీ రోడ్లకు,అండర్ డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఎంపీ, ఎమ్మెల్యేకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేసినట్లు వారు చెప్పారు.ఈ కార్యక్రమం లో సూదిని రాంరెడ్డి టీపీసీసీ కార్యదర్శి,యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ డీసీసీ ఉపాధ్యక్షులు,బట్టు కిషన్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,ప్రభాకర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ,కాట్ల యాదయ్య గౌడ్,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ సర్పంచ్,గ్యార నర్సింహా మాజీ సర్పంచ్, జింకల భాస్కర్ రేవంత్ మిత్రమ%శీ%డలి అధ్యక్షులు,దేవరకొండ శ్రీనివాస్ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు,గజ్జ సత్యం గౌడ్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలి



## - రిటైర్డ్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రావూరి రాజు

బోనకల్, ఫిబ్రవరి 12. నిజం చెపుతాం:బోనకల్ మండల పరిదిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోవిందాపురం నందు తొమ్మిది,పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై రావూరి రాజు అవగాహన కలిపించినారు.పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు,విద్య అవకాశాలు, ప్రభుత్వ పాటశాలలో చదివే విద్యార్థులకు ఏటువంటి కళాశాలలో ఏ ఏ కోర్సులు ఉంటాయో తెలిపినారు,అనంతరం మోటివేషనల్ స్పీకర్స్ కోట కిషోర్ ,పంజి జైపాల్ పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవలంభించలిసిన పద్దతులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గొప్పతనం వంటి అంశాలు పై అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు ,పెన్నులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయురాలు కందళా ప్రభావతి మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియచేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంది అని తెలిపినారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రావూరి రాజు గారిని పాఠశాల ఉపాధ్యాయ్నులు శాలువా తో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏర్రమల బాలస్వామి,రమాదేవి, రమణమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు ఆరు తడి పంటలు వేయాలి.. ఇరిగేషన్ ఈ ఈ రామ్ ప్రసాద్..



చర్ల ఫిబ్రవరి 12 (నిజం న్యూస్)ఈ సంవత్సరం తాలి పేరు ప్రాజెక్టు ఇన్ ఫ్లో తగ్గడం వలన రైతులు గమనించి ఆరుతడి పంటలను మాత్రమే వేయాలని ఇరిగేషన్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ రాంప్రసాద్ బుధవారంఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు నియోజకవర్గం అధ్యక్షతన, కార్యనిర్వాహక ఇంజనీర్ ఇరిగేషన్ డివిజన్ భద్రాచలం సమక్షంలో తాళి పేరు ప్రాజెక్టు రైతులతో రైతు వేదిక సత్యనారాయణపురం నందు సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశంలో తాళి పేరు ప్రాజెక్టు కింద 2024- 25 సంవత్సరమునకు గాను యాసంగి పంటకు, రొటేషన్ పద్ధతిలో ఈ సంవత్సరం జోన్ ఎడమ కాలువ పరిధిలోని ఆర్డి-8(కి.మీ11.034) నుండి ఆర్ డి-24(కి.మీ 39.800) డిస్ట్రిబ్యూటరీ వరకు గల ఆయకట్టకు సాగునీటిని 31 మార్చి 2025 వరకు నేటి సరఫరా చేయుటకు నిర్ణయించామని అన్నారు. ప్రస్తుతం ఈ రోజున ప్రాజెక్టు నీటి నిలువ 73.72మీ. మరియు సామర్థ్యము 455 మిలియన్ ఘనపు అడుగులు ఉన్నది, కానీ ఇన్ఫ్లో రోజురోజుకి పడిపోతున్న దృష్ట్యా యాసంగి పంటకు సంబంధించి సాగునీటిని వారబంది పద్ధతిలో పై అధికారుల సూచన మేరకు నిర్ణయించిన ప్రణాళిక ప్రకారము నీటిని విడుదల చేయడం జరుగుతుందని, కావున జోన్ -2. ఆయకట్టు రైతులు గమనించి, ప్రణాళిక ప్రకారం పంపిణీ చేసే నీటిని, ఆరుతడి పంటలకు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు

# 15 లక్షల నిధులతో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్



అంబర్పేట్: జనవరి12( నిజం చెపుతాం )అంబర్ పేట ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ అంబర్ పెట్ డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి,సుమారుగా 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో గ్రీన్లాండ్ హెూటల్ ప్రేమ్ నగర్ లో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రేమ్ నగర్ లో సుమారుగా 7,50 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు పనులను 8 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నాలా కనెక్టింగ్ రోడ్డుని ప్రారంభించామని తెలియజేస్తూ ఇప్పటికే ప్రేమ్ నగర్ లో అనేక బస్తీలలో నూతన రహదారులు నిర్మించడం జరిగిందని,ప్రతి బస్తిలో కూడా నూతన రహదారులు నిర్మిస్తామని అంబర్పేట్ డివిజన్ ని ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతామని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ,%ణజు% ప్రశాంతి,వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకులు,మైనార్టీ నాయకులు, స్థానిక బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## - 168 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే





షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 12 ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వద్దని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం రోజున ఫరూఖ్ నగర్ ఎంపీడీఓ కార్యాలయం సమావేశం మందిరంలో ఫరూఖ్ నగర్ మండలానికి సంబదించిన కళ్యాణ లక్మి,షాది ముబారక్ 168 లబ్ధిదారులకు రూ 1కోటి 68లక్షల,19,488 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. పేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరాలని రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలో కూడా నిధులను మంజూరు చేస్తుందని అన్నారు. ఇంకా రానివారికి ఎటువంటి సందేహాలు అవసరం లేదని త్వరలో మిగిలిన వారికీ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న స్థానికంగా ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పార్థ సారథి, డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్ సింగ్, ఎంపీడీఓ బన్సిలాల్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూర్ బస్వ%శీ%, మధురపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, పుల్లారెడ్డి, అందే మోహన్, శ్రీనివాస్, జ్బమద్ ఖాన్, జంగారి రవి,నెహ్రూ నాయక్ కుమ్మరి బాలరాజ్ ఎంబడి అనిల్ కుమార్ యాదవ్ అధికారులు, నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..